మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | గురువారం | 06-11-2025 | సంపుటి : 14 | సంచిక :150 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Thursday | 06-11-2025 | Volume :14 | Issue:150 | Pages:8 | Cost : 3 |



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066


## పీఎంతో ఛాంపియన్స్



**ఢిల్లీ: నవంబర్ 05 (నమస్తే హైదరాబాద్) :** భారత అమ్మాయిల జట్టు తొలిసారి ప్రపంచ కప్ సాధించి చరిత్ర సృష్టించింది. క్రికెట్ అభిమానులకు ఎంతో సంతోషాన్ని పంచింది. ఈ నేపథ్యంలో భారత మహిళల క్రికెట్ జట్టు మంగళవారం దేశ రాజధాని ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసింది. హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత జట్టు ఆదివారం దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించి తొలిసారి ఐసీసీ ట్రోఫీని నెగ్గిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మహిళా జట్టును ప్రధాని అభినందించారు
52 సంవత్సరాల మహిళా క్రికెట్ ప్రపంచ కప్ చరిత్రలో తొలిసారి ట్రోఫీ గెలుచు కున్న హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత జట్టును ప్రధాని మోదీ అభినందించారు. వరుసగా మూడు పరాజయాలు ఎదుర్కొన్న తర్వాత అమోఘంగా పుంజుకుని టైటిల్‌ను సాధించడాన్ని ప్రధాని ప్రశంసించారు. భారత క్రికెట్ చరిత్రలో ఇది గొప్ప విజయం అని అభివర్ణించారు. జట్టులోని ఒక్కో సభ్యురాలితో ప్రధాని ముచ్చటించారు. ఆటకు సంబంధించి పలు విషయాల గురించి వారితో చర్చించారు.ఈ సందర్భంగా ప్రధానికి జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 'నమో' అని ఉన్న జెర్సీని అందజేశారు ఇక, ఫిట్ ఇండియా సందేశాన్ని ముందుకు తీసుకెళ్లాలని క్రికెటర్లను ప్రధాని కోరారు. పెరుగుతున్న ఊబకాయం సమస్య గురించి ఆయన చర్చించారు. పాఠశాలలకు వెళ్లి అక్కడి యువతను ప్రోత్సహించాలని సూచించారు. కాగా, అంతకు ముందు ఢిల్లీ చేరుకున్న మహిళా జట్టుకు హోటల్‌లో డ్రమ్స్, పూలతో ఘన స్వాగతం లభించింది. ప్లేయర్లు, కోచ్ అమోల్ మజుందార్ కేక్ కట్ చేసి విజయోత్సవ వేడుకలు జరుపుకున్నారు.


# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో సెంటిమెంటా

## అభివృద్ధి అనేది ప్రజలు ఆలోచించాలి : సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, నవంబర్ 05 (నమస్తే హైదరాబాద్) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓట్లు రాబట్టాలని బీజేపీ ప్రయత్నిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీలు కుమ్మక్కై జూబ్లీహిల్స్ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నాయని ఆక్షేపించారు. షేక్‌పేట్ డివిజన్‌లో రోడ్‌షో, వెంకటగిరి వాటర్‌ట్యాంకు నుంచి యూసఫ్‌గూడ చెక్‌పోస్ట్ వరకు రోడ్‌షో సీఎం పాల్గొన్నారు. రోడ్? షోల అనంతరం ఆయన ప్రసంగించారు.

జూబ్లీహిల్స్ అభివృద్ధిని పూర్తిగా విస్మరించింది : కాళేశ్వరం కేసును సీబీఐకి పంపి 3 నెలలు గడుస్తున్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. మైనార్టీల సంక్షేమం కోసం, అర్హతను దృష్టిలో ఉంచుకొని అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చామని స్పష్టం చేశారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ ఎస్, జూబ్లీహిల్స్ అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గంలోని ప్రతి సమస్యను పరిష్కరించే బాధ్యత తీసుకుంటానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

సమస్యలు పరిష్కరిస్తాం : జూబ్లీహిల్స్



ఉపఎన్నికల్లో సెంటిమెంటా, అభివృద్ధి అనేది ప్రజలు ఆలోచించాలని రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో పీజేఆర్ కుటుంబాన్ని గేటు బయట నిలబెట్టి అవమానించారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు పీజేఆర్ కుటుంబానికి క్షమాపణ చెప్పి ఓట్లు అడగాలని కోరారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రూ.400 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారా? : మూసీ అభివృద్ధికి ఎందుకు అడ్డుకుంటున్నారో కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలని కోరారు. తెలంగాణకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చేసింది ఏమీ లేదని అన్నారు. కేసీఆర్ పదేళ్లలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారా? అని అడిగారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 4 వేల ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్ ఎందుకు కట్టకూడదో కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సవాల్ విసిరి పారిపోవడం కేటీఆర్ అలవాటుగా ఉందని,

2లో

## శివనామస్మరణతో మారుమోగిన ఆలయాలు..


**భక్తి న్యూస్** :తెలుగు రాష్ట్రాల్లో కార్తీకపౌర్ణమిని అంతటా ఘనంగా జరుపుకున్నారు. శివాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దీపారాధనలు నిర్వహించారు. ముఖ్యంగా ఉసిరి చెట్టు కింద దీపారాధన చేసి, అరటి దొప్పలలో దీపాలు వెలిగించి నదిలో వదిలో వదిలారు. భక్తులు దానధర్మాలు, నదీ స్నానాలు చేస్తూ పుణ్యం సంపాదించుకుంటున్నారు.
శ్రీశైలంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా మల్లన్న దర్శనానికి భక్తులు పోటెత్తారు. తెల్లవా రుజాము నుండే పాతాళగంగలో పుణ్య స్థానాలు ఆచరించి స్వామిఅమ్మవార్ల

2లో



## ఉద్రిక్త సరిహద్దు...ముగ్గురు మావోయిస్టులు మృతి

- ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్
- కూంబింగ్ ఆపరేషన్‌లో ముగ్గురు మావోలు మృతి
- మృతదేహాలు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్న బలగాలు
- జనవరి నుంచి ఇప్పటివరకు 477 మంది మావోలు హతం
- కొనసాగుతోన్న కూంబింగ్



**ఛత్తీస్‌గఢ్ నవంబర్ 05 (నమస్తే హైదరాబాద్) :** ఛత్తీస్‌గఢ్‌లో బీజాపూర్ జిల్లాలోని దట్టమైన అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య బుధవారం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్కౌంటర్ లో ముగ్గురు మావోయిస్టులు మరణించినట్లు సమాచారం. తెలంగాణ సరిహద్దుకు సమీపంలోని తార్లగూడ ప్రాంతంలో ఈ ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి.వివరాల్లోకి వెళితే అన్నారం, మరిమల్ల గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలపై నిఘా వర్గాల నుంచి పక్కా సమాచారం అందింది. దీంతో స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్), డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ), బృందాలు సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడ్డాయి. దీంతో ఇరువర్గాల మధ్య కాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలను, కొన్ని ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. అయితే, దీనిపై అధికారి కంగా పూర్తి ప్రకటన వెలువడాల్సి ఉంది. బుధవారం సాయంత్రం నాటికి కూడా ఆపరేషన్ కొనసాగుతూనే ఉందని అధికారులు వెల్లడించారు. "బీజాపూర్ ప్రాంతంలో ఆపరేషన్ కొనసాగుతోంది, పరిస్థితి సాధారణంగానే ఉంది. ఆపరేషన్‌కు సంబంధించిన కీలక వివరాలను తగిన సమయంలో అందిస్తాం" అని మధ్యాహ్నం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఘటనపై స్పందిస్తూ, హతమైన మావోయిస్టులు అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో పనిచేస్తున్న స్థానిక కమిటీలకు చెందిన వారై ఉండవచ్చని అధికారులు ప్రాథమికంగా భావిస్తున్నారు.
2026 మార్చి నాటికి దేశం నుంచి మావోయిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్

2లో

## బోరబండలో కేటీఆర్ రోడ్ షో



**హైదరాబాద్, నవంబర్ 05 (నమస్తే హైదరాబాద్) :**జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం తారాస్థాయికి చేరింది. ఉపఎన్నిక సమయం దగ్గర పడుతున్న కొద్ది ప్రచారం వేడెక్కుతోంది. నియోజక వర్గ ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రధాన పార్టీల నాయకులు శాయశక్తులు ప్రయత్నిస్తున్నారు. అభ్యర్థులకు మద్దతుగా ఆయా పార్టీల నేతలు ప్రజాక్షేత్రంలో తిరుగుతున్నారు. ఓట్లు రాబట్టుకునేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్?ను గెలిపించాలని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రచారంలో పాల్గొంటున్నారు. మరోవైపు బీఆర్?ఎస్? అభ్యర్థి మాగంటి సునీతకు ఓటు వేయాలని కోరతూ ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రాచారంలో పాల్గొంటున్నారు. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ ఆ పార్టీ నేత కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు.

కాంగ్రెస్ గల్లా పట్టి పథకాలు అమలు చేపిస్తాం : మాగంటి సునీతకు గెలిపించాలని కోరుతూ బోరబండలో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. రోడ్? షోలో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హామీలు ఇచ్చి రెండు సంవత్సరాలు అయ్యిందని, ఇంకా అమలు కావట్లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డికి ఒక్క ఛాన్స్ ఇస్తే 160 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపించారు. జూబ్లీహిల్స్?లో కాంగ్రెస్? పార్టీకి ఓటు వెయ్యకుంటే పథకాలు రద్దు చేస్తామని రేవంత్ రెడ్డి అంటున్నారని తెలిపారు. బీఆర్ఎస్‌ను గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీ గల్లా పట్టి పథకాలు అమలు చేపిస్తామని పేర్కొన్నారు.బుల్డోజర్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలి : హైడ్రా పేరుతో వేలాది మంది ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చిందని, ప్రతి పేద వాడికి అండగా నిలబడతామని, బుల్డోజర్లకు అడ్డంగా పడుకుంటామని కేటీఆర్? వెల్లడించారు. పేదల ఇళ్లు కూలగొట్టారని, హైదరాబాద్‌ను నాశనం చేశారని విమర్శించారు. బోరబండలోని పేదల ఇళ్లపైకి బుల్డోజర్లు రాకూడదంటే మాగంటి సునీతమ్మను గెలిపించాలని కోరారు. బుల్డోజర్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. సునీతమ్మ ఒంటరి కాదని, తామందరం అండగా ఉన్నామని భరోసా ఇచ్చారు. అర్ధరాత్రి ఫోన్ చేసినా అర్ధ గంటలో మీ ముందు ఉంటామని హామీ

2లో

## జూబ్లీ హిల్స్ నుంచే మార్పు మొదలవ్వాలి

**హైదరాబాద్, నవంబర్ 05 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ పాలించే అవకాశం పొందినా.. ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమయ్యాయనని, ఇప్పుడు ప్రజలు బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు కోరారు. రెండు పార్టీల పాలననూ ప్రజలు చూశారని, మార్పునకు సమయం వచ్చిందని, అది జూబ్లీ హిల్స్ నుంచి ప్రారంభం కావాలన్నారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఎర్రగడ్డ డివిజన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వాజ్‌పేయి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అప్పటి సీఎం చంద్రబాబు సహకారంతో హైదరాబాద్ అభివృద్ధికి పునాదులు

2లో



# బోరబండలో కేటీఆర్ రోడ్ షో

ఇచ్చారు. ఎవరైనా కాంగ్రెస్ వాళ్లు గూండాగిరి చేసినా గల్లాపట్టి నిలదీస్తామని హెచ్చరించారు. పైసలు ఇస్తే తీసుకొని కారు గుర్తుకు ఓటేయ్యండి : ఉద్యోగాలు ఇవ్వాలంటున్న నిరుద్యోగులను లాఠీలతో కొడుతున్నారని చెప్పారు. ఆడబిడ్డతో పెట్టుకున్న వాళ్లు ఎవరూ బాగుపడలేదని, హిట్లర్ వంటి నియంతలకే పరాభవం తప్పలేదని, రేవంత్ రెడ్డి ఎంత అని అన్నారు. దొంగ ఓట్లు వేస్తారంటా, పైసలు ఇచ్చి ఓట్లు కొంటారంటా, పైసలు ఇస్తే తీసుకొని బీఆర్?ఎస్? కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. "కాంగ్రెస్ హామీలు ఇచ్చి రెండేళ్లైంది. ఇంకా అమలు కావట్లేదు. రేవంత్ రెడ్డికి ఒక్క ఛాన్స్ ఇస్తే 160 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు. పేదల ఇళ్లు కూలగొట్టారు, హైదరాబాద్‌ను నాశనం చేశారు. పేదల ఇళ్లపైకి బుల్డోజర్లు రాకూడదంటే సునీతమ్మను గెలిపించాలి. బుల్డోజర్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలి. హైడ్రా పేరుతో వేలాది మంది ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చింది. ప్రతి పేద వాడికి అండగా నిలబడతాం. బుల్డోజర్లకు అడ్డంగా పడుకుంటాం. ఉద్యోగాలు ఇవ్వాలంటున్న నిరుద్యోగులను లాఠీలతో కొడుతున్నారు. ఆడబిడ్డతో పెట్టుకున్న వాళ్లు ఎవరూ బాగుపడలేదు. హిట్లర్ వంటి నియంతలకే పరాభవం తప్పలేదు. రేవంత్‌రెడ్డి ఎంత? బీఆర్ఎస్‌ను గెలిపించండి. కాంగ్రెస్ గల్లా పట్టి పథకాలు అమలు చేపిస్తాం."–

# ఉద్రిక్త సరిహద్దు...

# ముగ్గురు మావోయిస్టులు మృతి

షా ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భద్రతా బలగాలు ఆపరేషన్లను తీవ్రతరం చేశాయి. ఛత్తీస్‌గఢ్‌లో 2024 జనవరిలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు 2,100 మంది మావోయిస్టులు లొంగిపోగా, 1,785 మందిని అరెస్ట్ అయ్యార. వివిధ ఆపరేషన్లలో 477 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఒకవైపు సైనిక చర్యలు కొనసాగిస్తూనే, మరోవైపు 'ఆత్మసమర్పణ్ ఏవం పునర్వాస్ నీతి 2025', 'నియాద్ నెల్ల నార్ యోజన' వంటి పథకాల ద్వారా లొంగిపోయిన వారికి పునరావాసం కల్పిస్తూ ప్రభుత్వం ద్వంద్వ వ్యూహాన్ని అమలు చేస్తోంది.

# జూబ్లీ హిల్స్ నుంచే మార్పు మొదలవ్వాలి

వేసిందన్నారు. తరువాతి ప్రభుత్వాలు దాన్ని కొనసాగించినా, ప్రస్తుత ప్రభుత్వాలు ఆ క్రెడిట్ మొత్తం తమదేనని చెప్పుకోవడం తప్పని విమర్శించారు. ఎర్రగడ్డలో రెసిడెన్షియల్ కాలనీ మధ్యలో ప్రైవేటు శ్మశానం ఏర్పాటు చేయడం అవివేకమైన, అమానుష చర్య అని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇలాంటి పనులు చేయడం ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టడమే అవుతుందన్నారు.

# శివనామస్మరణతో మారుమోగిన ఆలయాలు..

దర్శనార్థం క్యూలైన్లలో బారులు తీరారు. స్వామిఅమ్మవార్ల దర్శనానికి 4 గంటల సమయం, ప్రత్యేక దర్శనానికి 2 గంటల సమయం పట్టింది .

కార్తీక పౌర్ణమి సందర్భంగా ఉమ్మడి వరంగల్. జిల్లాల్లో ప్రముఖ శైవక్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. ఆలయాల్లో దీపాలు వెలిగించి, పూజలు, అభిషేకాలు చేస్తున్నారు.

వరంగల్ వేయిస్తంబాల రుద్రేశ్వరాలయం, సిద్దేశ్వరాలయం, కాశిబుగ్గ ఆలయం, కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం, రామప్ప దేవాలయం, కురవి వీరభద్రస్వామి, పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ కొనసాగింది.

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు జరిగాయి. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని భక్తులతో శైవ క్షేత్రాలు కిటకిటలాడాయి. శివనామస్మరణంతో శివాలయాలు మారుమోగాయి. బుధవారం తెల్లవారుజాము నుండే భక్తులు అలయాలకు చేరుకొని కార్తీక దీపాలు వెలిగించి, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.

మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు వైభవంగా జరిగాయి. శైవ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు.. బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయంలో స్వామివారి దర్శనానికి బారులు తీరారు. బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి, ఝూరాసంగం కేతకి సంగమేశ్వర, సంగారెడ్డి సోమేశ్వర ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది.

కార్తీక పౌర్ణమి సందర్భంగా భద్రాచలం వద్ద గోదావరి నదిలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేశారు. మణుగూరు సబ్ డివిజన్ వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులతో శివాలయాలు కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచి భక్తులు కార్తీక దీపాలు వెలిగించి, పూజలు నిర్వహించారు..

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో సెంటిమెంటా, అభివృద్ధి అనేది ప్రజలు ఆలోచించాలి : సీఎం రేవంత్ రెడ్డి

సన్యాసులు సవాలు విసిరితే కాంగ్రెస్ కార్యకర్తలు పట్టించుకోరని ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డికి సవాల్ విసిరితే ఎందుకు స్పందించడం లేదని అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, మాజీ సీఎం కేసీఆర్ ఒకవైపు రాహుల్, రేవంత్, అసద్ మరోవైపు ఉన్నారని వెల్లడించారు.

"జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో సెంటిమెంటా, అభివృద్ధి అనేది ప్రజలు ఆలోచించాలి. గతంలో పీజేఆర్ కుటుంబాన్ని గేటు బయట నిలబెట్టి అవమానించారు. బీఆర్ఎస్ నేతలు పీజేఆర్ కుటుంబానికి క్షమాపణ చెప్పి ఓట్లు అడగాలి. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రూ.400 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేస్తున్నాం. నవీన్‌యా దవ్‌ను గెలిపిస్తే నియోజక వర్గంలో మరిన్ని సమస్యలు పరిష్కరిస్తాం. మూసీ అభివృద్ధికి ఎందుకు అడ్డుకుంటు న్నారో కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలి. సన్యాసులు సవాలు విసిరితే కాంగ్రెస్ కార్యకర్తలు పట్టించుకోరు. తెలంగాణకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చేసింది ఏమీ లేదు. కేసీఆర్ పదేళ్లలో మహిళలకు ఉచిత బస్సు ప్రయా ణ సౌకర్యం కల్పించారా?. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 4 వేల ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తాం."– రేవంత్ రెడ్డి, సీఎం

# ఐఎఫ్ డబ్ల్యూజే స్ఫూర్తితో జర్నలిస్టుల సమస్యలపై పోరాటం

## –హైదరాబాద్ లో ఘనంగా వజ్రోత్సవ వేడుకలు





**హైదరాబాద్,నవంబర్ 05 (నమస్తే హైదరాబాద్):** దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడిన ఘన చరిత్ర ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) సంఘానిదే అని పలువురు వక్తలు అన్నారు. ఈ సంఘం దేశంలోనే మొటమొదటి జర్నలిస్టు సంఘం అని వారన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే ఆవిర్భవించి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా బుధవారం హైదరాబాద్ లో చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వజ్రోత్సవ వేడుకలు జరిపారు. ఈ వేడుకల్లో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం,ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు చిర్రా శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొట్లపల్లి అశోక్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొని ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సంఘం గత 75 సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై చేస్తున్న పోరాటాలను, సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ... ఐఎఫ్ డబ్ల్యూజే దేశంలోనే తొలి జర్నలిస్టు యూనియన్ అని 1950 అక్టోబర్ 28న ట్రేడ్ యూనియన్ గా ఏర్పడిందని అన్నారు. దేశవ్యాపితంగా 30 వేలకు పైగా జర్నలిస్టులు సభ్యులుగా ఉన్నారని, దేశంలోనే 28 రాష్ట్రాలతో పాటు శ్రీలంక, నేపాల్, భూటాన్ తదితర పొరుగు దేశాల జర్నలిస్టు సంఘాలతో సంబంధాలు కలిగి జర్నలిస్టుల సమస్యలపై అంతర్జాతీయ స్థాయిలో కూడా పోరాటాలు చేస్తుందని తెలిపారు. జర్నలిస్టుల శ్రేయస్సు కోసం ఐఎఫ్ డబ్ల్యూజే కొన్ని ప్రధాన డిమాండ్లను అమలు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తున్నదని, ప్రధానంగా జర్నలిస్టుల రక్షణ చట్టం, జర్నలిస్టులకు అవసరమైన సంక్షేమ పథకాలు, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం వంటి డిమాండ్ల సాధనకు పోరాటం చేస్తుందని అన్నారు. అమలు చేయాలి. దేశవ్యాప్తంగా జర్నలిస్టుల ఐక్యతను కొనసాగిస్తూ కనీస వేతనం కోసం వేజ్ బోర్డు అమలు చేయాలని కూడా డిమాండ్ చేస్తుందని చెప్పారు. అదేవిధంగా రాష్ట్రంలో జర్నలిస్టులకు ప్రభుత్వం హెల్త్ కార్డులను అందించి అన్ని కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రులలో జర్నలిస్టులకు వైద్యం అందే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. రాష్ట్రంలో సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్ డబ్ల్యూజే స్ఫూర్తితో డిమాండ్ల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఫెడరేషన్ నాయకులు పాండురంగారావు, బొల్లం శ్రీనివాస్,నాగవాణి, శ్రీనివాస్ గౌడ్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విముక్తి కోసం జీవితాంతం పోరాడిన నల్ల నరసింహులు ఒక వీరుడు





**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలంలోని కడవెండి లో దొడ్డి కొమరయ్య స్మారక భవనంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్ల నరసింహులు 32వ వర్ధంతి సభకు మన ఆలోచన సాధన సమితి మాస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆవుల వెంకట యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కటకం నర్సింగ్ రావు నేత ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ రైతంగా సాయుధ పోరాట యువకుడు పద్మశాలిల ముద్దుబిడ్డ నల్ల నరసింహులు. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నిజం నవాబులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప వ్యక్తి నల్ల నరసింహులు అని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నల్ల నరసింహులు పోరాటానికి ప్రత్యేక చరిత్ర ఉ ందని తెలిపారు. ప్రజల హృదయాల్లో నల్ల నరసింహులు ఒక చరిత్ర తిరగరాశాడని అన్నారు. కడవెండి లోనే చేనేత కుటుంబీకులైన నల్ల లచ్చమ్మ లచ్చయ్య దంపతులకు అక్టోబర్ 2. 1926న నల్ల నరసింహులు జన్మించారు. లచ్చయ్య చెయ్యి తిరిగిన చేనేత కళాకారుడు. అతి సన్నని దారంతో వస్త్రాలు నేయటలో నిపుణులు. లచ్చయ్య తయారు చేసిన వస్త్రాలకు మంచి గిరాకీ ఉండేది . వారి ఉమ్మడి కుటుంబ సజావుగా సాగిపోతుండేది. నల్ల నరసింహులు బాలుడిగా ఉన్నప్పుడు నవాబు పరిపాలన ఉ ండేది. నిజం నవాబు పాలనలో దేశ పాండేలు ఉండేవారు. కొన్ని గ్రామాలు వీరి ఏలుబడి లోనే ఉండేవి. వీరు ప్రజలను విడిపించేవారు. ఈ కార్యక్రమంలో నల్ల నరసింహులు వారసురాలుఅరుణ. ప్రొఫెసర్ పన్నీరు రమేష్, వడ్డానం శ్రీనివాస్, మాచర్ల బిక్షపతి,లయన్స్ క్లబ్ ప్రతినిధి కన్నా పరశురాములు, దొడ్డి బిక్షపతి, బెల్లి సోమయ్య, కొత్తగట్టు మల్లన్న, కళాకారుడు ప్రభాకర్, పెద్ది సోమయ్య, రవీందర్, మురళి, శ్రీనివాస్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చెరువు సుందరీకరణలో వర్చుసా ఫౌండేషన్ భాగస్వామ్యం కావడం అభినందనీయం : ఎమ్మెల్యే గాంధీ




**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** భవిష్యత్తు తరాలకు మంచి ఆరోగ్యం ,ప్రశాంత జీవితం ఇవ్వాలని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్ రామ్ గూడా రంగలాల్ కుంట చెరువు సుందరికరణలో భాగంగా ప్రముఖ ప్రొడక్ట్ ,ప్లాట్ ఫామ్ ఇంజనీరింగ్ సేవల సంస్థ వర్చుసా కార్పొరేషన్ తన దాతృత్వ విభాగం, సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా వర్చుసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి భాగస్వామ్యంతో, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ద్వారా స్వచ్ఛందంగా చేపట్టిన సుందరికరణ ,పునరుద్ధరణ పనులు పూర్తయిన సందర్భంగా చెరువును బుధవారం ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్లు గంగాధర్ రెడ్డి , ఉప్పలపాటి శ్రీకాంత్ టిజిఐఐసీ జోనల్ కమిషనర్ ఎం. కవిత జిటెక్ యాడ్స్ సొల్యూషన్స్ వైస్ ప్రెసిడెంట్ మాధురి దుగ్గిరాల, గూగుల్ హైదరాబాద్ సైట్ లీడ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రంగలాల్ కుంట సరస్సు పునరుద్ధరణ అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, పరిశ్రమలు సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్థవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది" అని అన్నారు.ఎన్నో ఏండ్ల సమస్యలు తీరుతాయని సీఎస్ఆర్ ఫండ్స్ వల్ల స్వచ్ఛమైన మంచినీటి చెరువుగా మారనుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది" అని అన్నారు. వర్చుసా ఫౌండేషన్ సేవలు అభినందనీయం అని, వర్చుసా హైదరాబాద్ క్యాంపస్ సమీపంలోని 3.5 ఎకరాల రంగలాల్ సరస్సును అభివృద్ధి చెందుతున్న పట్టణ పర్యావరణ వ్యవస్థగా తీర్చిదిద్దింది. చుట్టుపక్కల వారికి శుభ్రమైన, పచ్చదనంతో కూడిన వినోద ప్రదేశంగా మార్చిందని అన్నారు.ఈ పునరుజ్జీవనం సుస్థిరమైన పర్యావరణ ప్రభావాన్ని సృష్టించడానికి, సమాజ శ్రేయస్సును మెరుగుపరచడాని కి వర్చుసా ఫౌండేషన్ చేస్తున్న నిరంతర ప్రయత్నం చేస్తోందని అన్నారు. రెండున్నరేళ్లుగా జరిగిన సమగ్ర పునరుద్ధరణ కార్యక్రమం ఎండిపోయిన సరస్సును ఇప్పుడు ప్రకృతిని, సమాజ జీవితాన్ని నిలబెట్టగల ఆరోగ్య కరమైన నీటి వనరుగా మార్చిందని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మోహిత్ శర్మ, శ్రీనివాస్ సుబ్బారావు, రాహుల్ శర్మ, రేఖ శ్రీనివాసన్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీకాంత్ పాకాల, నాయకులు సంజీవ రెడ్డి, మంత్రి ప్రగడ సత్యనారాయణ, నాయినేనీ చంద్రకాంత్ రావు, ఎండి ఇబ్రహీం, విష్ణు వర్ధన్ రెడ్డి, అనిల్, ప్రభాకర్ రెడ్డి, శ్రీశైలం, సురేష్ నాయక్, ప్రవీణ్, లక్ష్మణ్,పింటు ,శ్రీనివాస్ కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ విస్తరణ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి .. జిల్లా కలెక్టర్

**నమస్తే హైదరాబాద్** విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ విస్తరణ అభివృద్ధి పనులు వేగవంతం చేసి నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఆయన గన్నవరం విమానాశ్రయం విశిష్ట అతిథుల భవనంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎయిర్ పోర్టు, రెవెన్యూ, పంచాయత్ రాజ్, ఇరిగేషన్, డ్రైనేజీ, ఆర్డబ్ల్యూఎస్, రహదారులు భవనాలు తదితర శాఖల అధికారులతో విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ విస్తరణ అభివృద్ధి పనుల పురోగతి, సమస్యలపై సమీక్షించారు. న్యూ ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవన నిర్మాణం, సీలింగ్, ఎలివేషన్ పనులు, వాహనాల పార్కింగ్ ఏరియా, డ్రైనేజీ, ఇతర మౌలిక వసతుల ఏర్పాటు తదితర అభివృద్ధి పనులు, భూసేకరణ సమస్యలపై చర్చించారు. ఈ క్రమంలో ఎయిర్పోర్ట్ అధికారులు ఎయిర్పోర్టులో జరుగుతున్న పనుల పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్కు వివరించారు.

సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విమానాశ్రయ విస్తరణ అభివృద్ధి పనులను అత్యంత ప్రాధాన్యతగా భావించి నిర్ణీత సమయానికి పూర్తి చేసే దిశగా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు అవసరమైన పనుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి అందించాలన్నారు. అదేవిధంగా విమానాశ్రయ విస్తరణలో భాగంగా నెలకొన్న భూ సమస్యలు, కోర్టు వివాదాలు, ఏలూరు కాల్వపై వంతెన నిర్మాణం, రైతులకు పరిహారం చెల్లింపు వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు.

సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ నిర్మాణంలో ఉన్న న్యూ ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ ను సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. జరుగుతున్న పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ మిగిలిన పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు.

సమావేశంలో గన్నవరం విమానాశ్రయ జనరల్ మేనేజర్ రామాచారి, డైరెక్టర్ లక్ష్మీ కాంత్ రెడ్డి, గుడివాడ ఆర్డీవో జి బాలసుబ్రమణ్యం, గన్నవరం మండలం తహసీల్దార్ శివయ్య, పంచాయతీరాజ్ ఎస్ఈ రమణరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమశేఖర్, రహదారులు భవనాల శాఖ ఈఈ లోకేశ్వరరావు, ఇరిగేషన్, డ్రైనేజీ, ఇంజనీరింగ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# హలో మాల చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన సభ కరపత్రాన్ని ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, నవంబర్ 5 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా హలో మాల చలో ఢిల్లీ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనలో తన హక్కుల కోసం పోరాటం చేస్తున్నారని విజయం సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం జాతీయ మాల మహానాడు గ్రేటర్ అధ్యక్షుడు డాక్టర్ అల్లిబి ల్లి మహేందర్ మాట్లాడుతూ హలో మాల చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సభకు అధిక సంఖ్యలో మాలలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అద్దంకి సైన్యం యువసేన గ్యార ఉపేందర్, రాష్ట్ర సీనియర్ నాయకులు బి. అజయ్ కుమార్, గోడిశాల నవీన్, బేతమల్ల రామచందర్,కె. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ నేత జాంగిర్ ఏర్పాటు చేసుకున్న మా రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, నవంబర్ 5 (నమస్తే హైదరాబాద్):** రామంతపూర్ డివిజన్ కి చెందిన బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత జహంగీర్ నూతనంగా ఏర్పాటు చేసిన మా రియల్ ఎస్టేట్ ఆఫీస్ ను ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై లాంచనంగా ప్రారంభించారు.

ఈ సందర్భగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను జహంగీర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు, చాంద్ పాషా, శ్రీకాంత్ గౌడ్, సూరం శంకర్, పవన్, సంతోష్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుట్ట శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని పోటెత్తిన భక్తజన సందోహం





**ఉప్పల్, నవంబర్ 5 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ వెలుగు గుట్ట శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయం లో బుధవారం కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా పోటెత్తిన భక్త జన సందోహం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్తీక దీపాలు వెలిగించి ఉసిరి చెట్టుకు పూజలు నిర్వహించారు. దీంతో ఆలయంలో కార్తీక శోభ నెలకొంది. కార్తిక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో దాతలు విజయకుమార్ , రాజు భాయ్ లు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారిని ఆలయ ఈవో పెద్ది గారి శ్రీకాంత్ ఘనంగా సత్కరించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఘనంగా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈ.వో. పెద్ది గారి శ్రీకాంత్ తెలిపారు.

# మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించనున్న కింతలి విద్యుత్ సబ్‌స్టేషన్



అనకాపల్లి, నవంబరు 4 రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం తొమ్మిది గంటలకు అనకాపల్లిలో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరవుతారు. 10 గంటలకు ఈపీడీసీఎల్ సర్కిల్ కార్యాలయం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. అనంతరం 10.45 గంటలకు కె.కోటపాడు మండలం చౌడువాడ చేరుకుని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తితో కలిసి నూతన విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 2.15 గంటలకు మాడుగుల మండలం కింతలిలో సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తారు. సాయంత్రం విశాఖపట్నం వెళతారు.మూడు నెలల్లో రెండు సబ్‌స్టేషన్ల నిర్మాణం! కె.కోటపాడు, మాడుగుల మండలాల్లోని పలు గ్రామాల్లో లోఓల్టేజీ సమస్య చాలా కాలం నుంచి వుంది. గత వైసీపీ ప్రభుత్వం ఈ సమస్యను పట్టించుకోలేదు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్లను మంజూరు చేయించారు. చౌడువాడలో రూ.3.7 కోట్లతో, కింతలిలో రూ.3.31 కోట్లతో ఈ ఏడాది ఆగస్టులో సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులు చేపట్టి అక్టోబరు చివరినాటికి పూర్తి చేశారు. చౌడువాడ సబ్‌స్టేషన్‌తో చౌడువాడ, గరుగుగబిల్లి, మల్లంపాలెం, పైడమ్మపేట, పాచిలవానిపాలెం, గుల్లేపల్లిబీ కింతలి సబ్‌స్టేషన్‌తో కింతలి, కింతలి వల్లాపురం, పొంగలిపాక, జాలంపల్లి, అవురువాడ పంచాయతీల్లో విద్యుత్ వినియోగదారులకు లోఓల్టేజీ సమస్య తీరుతుంది.

# ప్రజలవద్దకు ప్రభుత్వ పథకాలు సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్



**తిరుమలగిరి నవంబర్ 5 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి.** జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల అధికారుల ఆదేశాల మేరకు మద్దిరాల మండలం చందుపట్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇళ్ల ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ అందాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం అని సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ సమావేశంలో మాట్లాడినారు అదేవిధంగా ఆరూ గ్యారెంటీలు పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారధి టీం లీడర్ పల్లె లక్ష్మణ్ కళాబృందం చేత వివిధ కళారూపాలతో ద్వారా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించినారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెల రాము. గంట బిక్షపతి. గడ్డం ఉదయ్. మాగి శంకర్. పాక ఉపేందర్.మద్దిరాల మంజుల. సిరిపంగి రాధ. కుందమల్ల నాగలక్ష్మి. ములకలపల్లి మల్లమ్మ. గ్రామపంచాయతీ సిబ్బంది వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

# పాదచారుల కోసం జీబ్రా క్రాసింగ్ లైన్స్ ఏర్పాటు చేయాలి....

ట్రాఫిక్ ఏసిపి కి తాడి బోయిన రామస్వామి యాదవ్ వినతి




**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** పాదచారుల కోసం జీబ్రా క్రాసింగ్ లైన్స్ ఏర్పాటు చేయాలనీ బుధవారం కూకట్ పల్లి ట్రాఫిక్ ఏసిపి వెంకటయ్య,సిఐ ట్రాఫిక్ విద్యాసాగర్ రెడ్డిలను మాజీ కౌన్సిలర్ తాడి బోయిన రామస్వామి యాదవ్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందానగర్ లోని జాతీయ రహదారిపై రోడ్డు దాటాలంటే కాలేజీ విద్యార్థులు,వృద్దులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,రోడ్డు దాటుతూ ప్రమాదానికి గురవుతున్నారని అన్నారు. ప్రమాద నివారణ చర్యల కోసం జీబ్రా క్రాసింగ్ లైన్స్ ఏర్పాటు చేయాలనీ కోరారు. సానుకూలంగా స్పందించిన ట్రాఫిక్ ఏసిపి వెంకటయ్య త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలం శ్రీను పాల్గొన్నారు.

## వెలుగు గుట్ట ఆలయంలో ఘనంగా కార్తీక పౌర్ణమి సామూహిక సత్యనారాయణ వ్రతాలు: ఈవో పెద్ది గారి శ్రీకాంత్



**ఉప్పల్, నవంబర్ 5 (నమస్తే హైదరాబాద్):** శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయము, వెలుగు గుట్ట, క్రికెట్ స్టేడియం ప్రక్కన, ఉప్పల్ కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఉదయం 4 గంటల నుండి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు, సామూహిక రుద్రాభిషేకములు మరియు 10 గంటలకు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే సాయంత్రం 6 గంటలకు ఆకాశ దీపారాధన జ్వాలాతోరణము పూజా కార్యక్రమం నిర్వహింపనైనది. ఇట్టి పూజల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు భక్తులందరికీ ఏ విధమైనటువంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో పెద్దిగారి శ్రీకాంత్ తెలిపారు. భక్తులందరూ సంతోషాలతో, భక్తి పారవశ్యములతో దేవస్థాన ప్రాంగణంలో కార్తీక దీపారాధన చేసుకున్నారు.



# సునీత గోపీనాథ్ కు బీఆర్ఎస్ గెలిపించాలి : కొమిరిశెట్టి సాయిబాబా



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా షేక్‌పేట్ డివిజన్ లోని వెటర్నరీ కాలనీ ప్రాంతంలో ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు సురేందర్,స్థానిక నాయకులతో కలిసి సునీత గోపీనాథ్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా కొమిరిశెట్టి సాయిబాబా మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలను మరచి ప్రజలను మోసం చేస్తోందన్నారు. యువతకు ఉద్యోగాలు, గృహ నిర్మాణ హామీలు, మహిళలకు భద్రత వంటి అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చవిచూసిందని తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించకుండా కేవలం రాజకీయ లాభాల కోసమే నడిచే కాంగ్రెస్ నాయకులను ప్రజలు గుర్తించి బుద్ధి చెప్పాలని సూచించారు.

# విద్యార్థులకు ఆర్థిక సహాయం చేసిన జనసేన నాయకులు ప్రేమ కుమార్



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** శ్రీకృష్ణ దేవరాయ కాపు యువసేన వారి ఆధ్వర్యంలో ఏడిద సుబ్రహ్మణ్యం,మణి దంపతుల కుమారుడు పవనకుమార్ , కుమార్తె దీపిక విద్యాభ్యాసం కొరకై 20 వేల రూపాయలు కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ చేతులమీదుగా వారి నివాసం లో ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మట్లాడుతూ సేవా దృక్పథంతో ఎస్ కే డి కే యువసేన గత కొని సంవత్సరాలు గా పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తున్నందుకు సభ్యులను అభినందించారు . ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు యల్. రాజ,గోగిశెట్టి భాస్కర్, బావిశెట్టి గోపి, హెచ్ ఎన్.చైతన్య మరియు జనసేన నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్,పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.


# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



**( నమస్తే హైదరాబాద్):** రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమం 70వ రోజుకు చేరుకుంది. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం మంగళవారం మరోసారి జనసంద్రంగా మారింది. మంత్రిని కలిసి తమ సమస్యలను విన్నవించుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా ప్రజలు, కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు తరలివచ్చారు. సుమారు నాలుగు గంటల పాటు సాగిన ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ దాదాపు 4 వేల మందికి పైగా ప్రజలను స్వయంగా కలిసి వారి సమస్యలను ఓపికగా విన్నారు.ప్రతి ఒక్కరినీ పేరుపేరునా ఆప్యాయంగా పలకరిస్తూ వారి నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. సమస్య తీవ్రతను బట్టి అక్కడికక్కడే అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరించే బాధ్యత తమదని, అందరికీ అండగా నిలుస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ప్రజాదర్బార్‌కు వచ్చిన వారిలో అధికశాతం మంది గత వైసీపీ ప్రభుత్వంలో తాము ఎదుర్కొన్న కష్టాలను, అన్యాయాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.గత ప్రభుత్వంలో తమపై అక్రమ కేసులు బనాయించారని, ఆస్తులు లాక్కున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నేతల ప్రోద్బలంతో తన భూమిని బలవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని శ్రీకాకుళం జిల్లాకు చెందిన టీడీపీ కార్యకర్త దనపాన హరికృష్ణ మంత్రి లోకేశ్ కు ఫిర్యాదు చేశారు. గుంటూరు జిల్లా కాకుమానుకు చెందిన మెరిగల రవిబాబు, తన వారసత్వ భూమిని వైసీపీ కార్యకర్త కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని, పోలీసులు స్పందించడం లేదని వాపోయారు. టీడీపీ సానుభూతిపరుడిననే కారణంతో అతిథి అధ్యాపకుడి ఉద్యోగం నుంచి తొలగించారని కర్నూలు జిల్లాకు చెందిన ఉలిద్ర రవి మంత్రికి తన గోడును వెళ్లబోసుకున్నారు. ఈ ఫిర్యాదులపై విచారణ జరిపి తగిన న్యాయం చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా పలు ఉద్యోగ, కార్మిక సంఘాల ప్రతినిధులు కూడా మంత్రిని కలిసి తమ సమస్యలను విన్నవించారు. వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న హెల్త్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని అన్ ఎంప్లాయిస్ పారా మెడికల్ హెల్త్ అసిస్టెంట్ అసోసియేషన్ కోరింది. ఏపీ జెన్ కో, ట్రాన్స్ కో, డిస్కమ్స్‌లో పనిచేస్తున్న 23,500 మంది కాంట్రాక్టు కార్మికుల సేవలను క్రమబద్ధీకరించి, వేతన సవరణ చేయాలని ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

# సోమాజిగూడ లో కేటీఆర్ రోడ్ షోకు భారీ స్పందన : బన్నాల ప్రవీణ్ ముదిరాజ్



**ఉప్పల్, నవంబర్ 5 ( నమస్తే హైదరాబాద్):** సోమాజిగూడ లో మంగళవారం రాత్రి కేటీఆర్ రోడ్ షో లో కేటీఆర్ కి కారు నమూనాను అందించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేటీఆర్ రోడ్ షో కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని కేటీఆర్ రోడ్డ షోకు స్వచ్ఛందంగా వేలాది మంది తరలి వస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన విషయాన్ని ప్రజలను అడ్డంగా మోసం చేసిన విషయాన్ని డిజిటల్ స్క్రీన్ ల ద్వారా ప్రజలకు తెలియజేస్తున్న విషయాన్ని ప్రజలు ప్రశంసిస్తున్నారని అన్నారు అన్నారు. ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి కారు గుర్తుపై ఓటు వేసి మాగంటి సునీత ని భారీ మెజారిటీతో గెలిపిస్తామని ప్రజలు చెప్తున్నారని పేర్కొన్నారు.

# జూబ్లీ హిల్స్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీ తో గెలిపించాలి: ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి






**ఉప్పల్, నవంబర్ 5 ( నమస్తే హైదరాబాద్):** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా, హస్తం గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ శ్రీలతా రెడ్డి,బొంతు శ్రీదేవి గారి తో కలిసి ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి సాధించాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరువవుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ గెలుపు ఖాయమని తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ వర్గాలు కాంగ్రెస్ పార్టీపై అసత్య ఆరోపణ చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కన్నుల పండుగ కొనసాగుతున్న లక్ష దీపోత్సవం

- నాలుగవ రోజు శ్రీవల్లి శ్రీ దేవసేన సహిత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర వారి కళ్యాణ మహోత్సవం
- బ్రహ్మశ్రీ సంతోష్ కుమార్ శాస్త్రి ప్రవచనాలు సూక్తులు







**ఉప్పల్, నవంబర్ 5 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి , కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో భగాయత్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన లక్ష దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా నాల్గోవ రోజు మొదటగా దీపారాధనతో ప్రారంభమై, శ్రీవల్లి శ్రీదేవసేన సహిత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది.అనంతరం భారత తీర్థ పురస్కార గ్రహీత బ్రహ్మశ్రీ సంతోష్ కుమార్ శాస్త్రి ప్రవచనా సూక్తులు, సనాతన ధర్మ గురించి నేటి పిల్లలకు పెద్దలు నేర్పించాల్సిన విద్యాబుద్ధులను వివరించారు. అదేవిధంగా ప్రముఖ జ్యోతిష్య పండితులు బ్రహ్మశ్రీ శ్రీ రామ శర్మ అనుగ్రహభాషణం ద్వారా కార్తీక మాస దీపం గురించి వివరించి ఈ దీపోత్సవ కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. అనంతరం రుద్రాభిషేకం, భస్మ లింగార్చన, అదేవిధంగా మహా మంగళ హారతులు భక్తులను మైమరిపించాయి. తదుపరి పిల్ల, పెద్దల భక్తి గీతాలతో పరమశివుని భక్తి లీలామాయలో భక్తులు మునిగి తేలియాడారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, భగయత్ వాసులు, మహిళలు, అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి ఆ పరమశివుని దివ్య ఆశీస్సులు పొందారు.

# తెలుగు రాష్ట్రాల్లో బుధవారం వాతావరణం ఎలా ఉంటుందంటే

%కోస్తా తీరానికి ఆనుకుని పశ్చిమమధ్య బంగాళాఖాతంలో సముద్ర మట్టానికి సగటున 0.9 కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. బుధవారం (05-11-2025) కోనసీమ, కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, కడప, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు.

ఇక తెలంగాణలో నవంబర్ 6 వరకు కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఆ తర్వాత రాష్ట్రంలో పొడి వాతావరణం ఉంటుందని ఐఎండీ తెలిపింది. ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్, నిజామాబాద్‌తో పాటు నిర్మల్ జిల్లాల్లో బుధ, గురువారాల్లో ప్రధానంగా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయి.


## చేవెళ్ల రోడ్డు ప్రమాద బాధితురాలిని పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, నవంబర్ 5 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గంలోని సాయి బాబా నగర్ కి చెందిన తాడెం వెన్నెల తాండూర్ మైనార్టీ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తుంది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజి వద్ద ఆర్టీసీ బస్సు ప్రమాద ఘటనలో ఈమె గాయపడి జూబ్లీహిల్స్ అపోలో ఆస్పత్రి చికిత్స పొందుతున్న ఈమెను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధికారులతో మాట్లాడి హాస్పిటల్ లో అయ్యే ఖర్చు ప్రభుత్వం కట్టే విధంగా చేయడం జరిగింది. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన రహదారి భద్రతా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, ప్రసాద్ గౌడ్, మధు తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ డివిజన్ సమగ్రాభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్, నవంబర్ 5 ( నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ డివిజన్ ఓల్డ్ మల్లాపూర్ ఎస్. వి.నగర్ కాలనీలో సిఎం నిధులతో సీసీ రోడ్డు పనులు బుధవారం ప్రారంభం అయ్యాయి. ఉప్పల్ కాంగ్రెస్ ఇంఛార్జి మందుముల పరమేశ్వర రెడ్డి సహకారం తో గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనీల్ కుమార్ చొరవ తీసుకొని సిఎం నిధులతో పనులు ప్రారంభించారు. జరుగుతున్న సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు నెమలి అనీల్ కుమార్ మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. కొద్ది సంవత్సరాలుగా దారి నిర్మాణ పనులు చేపట్టాలని కాలనీ వాసులు విన్నపం మేరకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ మల్లాపూర్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని ముఖ్యంగా ఉప్పల్ నియోజకవర్గం ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి మల్లాపూర్ డివిజన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించి నిధులు మంజూరు చేయిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి నగర్ కాలనీవాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేర్ధం బాలయ్య భాగ్యలక్ష్మి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపుకు విశేష స్పందన

౧- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి









**ఉప్పల్, నవంబర్ 5 ( నమస్తే హైదరాబాద్):** నేర్ధం బాలయ్య, భాగ్యలక్ష్మి ట్రస్ట్ చైర్మన్, ఉప్పల్ నియోజకవర్గం జేఏసీ నాయకులు ఉద్యమకారులు నేర్ధం భాస్కర్ గౌడ్, ట్రస్టు ప్రతినిధి డాక్టర్ నేర్ధం మనుష్ గౌడ్, ఫ్యామిలీ ఆధ్వర్యంలో బుధవారం చిలుకానగర్ లోని నోవిటల్ బెంటిక్ హాల్ వద్ద మేగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై మెగా హెల్త్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా నేర్ధం భాస్కర్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేర్ధం బాలయ్య భాగ్యలక్ష్మి ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించి ఉచిత పరీక్షలు నిర్వహించి కళ్ల అద్దాలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలను పంపిణీ చేశారు. హెూమియో మెడిసిన్స్ ఉచితంగా అందించారు. ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ బీసీ జేఏసీ సభ్యులు, కుల సంఘాలు, కాలనీ సంఘాల ప్రతినిధులు అంబటి జగదీష్,శ్రీనివాస్ వెంకటేష్,శ్రవణ్, గజ్జల సత్యరాజ్ గౌడ్,పల్లె నర్సింగ్ రావు, ఈరెల్లి రవీందర్ రెడ్డి, పిట్టల నరేష్, బజారు జగన్నాథ్ గౌడ్, నరసింహ, సుధాకర్,బాబు, కోహెడ ప్రసాద్, బాల్ రెడ్డి, మోహన్ కేశవ్ సుమన్ మొహేన్,కేశవ్,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి పర్వదినం



సుల్తానాబాద్, నవంబరు 5 కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాలు భక్తు లతో కిటకిటలాడాయి. శివాలయాలు శివనామాలతో మార్మోగిపోయాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆల యాలకు వచ్చి దీపాలు వెలిగించి స్వామికి అభిషేకం చేసి దీపా సాలగ్రామ గోదానాలను నిర్వహించారు. అనంతరం కార్తీకపురాణం శ్రవణం చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పాతబజార్‌లోని శివాలయంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. స్థానికవేణుగోపాలస్వామి ఆలయంలో సాల గ్రామదాన పూజలు నిర్వహించారు. సాంబశివ దేవాలయంలో ముఖద్వారంలో జ్వాలాతోరణాన్ని ఏర్పాటు చేసి స్వామివారికి పల్లకిసేవ నిర్వహించారు. వేణుగోపాల స్వామి, సాంబశివ దేవాలయాల్లో పల్లా సుమ మహేందర్ దంపతుల ఆధ్వర్యంలో 20వేల దీపాలను భక్తులు వెలిగిం చారు. పాతబజారులోని శివాలయంలో మెంగని చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో కార్తీకదీ పోత్సవాలు నిర్వహించారు. ఐతరాజ్‌పల్లిలోని సీతారాముల ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలను నిర్వహించారు.

ఎలిగేడు/కాల్వశ్రీరాంపూర్/రామగిరి: ఎలిగేడు మండలంలోని ర్యాకల్‌దేవుపల్లి-రాములపల్లి గ్రామాల్లోని నాగలింగేశ్వరస్వామి ఆలయంలో, కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం సామూహిక సత్యనారాయణవ్రతాలను నిర్వహించారు. స్వామివారికి కన్నుల పండవగా దీపారాధన చేశారు. దీపాలు వెలిగించి ఇండ్ల ముందు ఉంచారు. పిల్లలు, పెద్దలు పటాకులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. దీపాల వెలుగులతో ప్రతిపల్లెనిండా ఉత్తేజం నిండింది. రామగిరి మండలం సెంటినరీకాలనీ శ్రీకోదండరామాలయంలోని ఉసిరివనంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలను నిర్వహించారు.

ఓదెల: మండలంలోని భ్రమ రాంబ మల్లికార్జునస్వామి క్షేత్రంతో పాటు పొత్కపల్లి రాజగోపాలస్వామి, శివాలయంతోపాటు మడక వేణు గోపాలస్వామి, గుంపుల రామ భద్రాలయాల్లో కార్తీకపౌర్ణమి వేడుక లను వైభవంగా నిర్వహించారు.

కమాన్‌పూర్: మండల కేంద్రం లోని ఆదివరాహస్వామి ఆలయం, శివాలయం, వేణుగోపాలస్వామి ఆల యాల్లో భక్తులు దీపాలు వెలిగిం చారు. ఆదివరాహస్వామి వారిని దర్శించుకున్న పలువురు భక్తులు ఉసిరికచెట్టు ముందు కొబ్బరి, ఉసిరికాయ దీపాలను వెలిగించారు. తమ కోర్కెలు నెరవేర్చాలని ఆ వరాహమూర్తిని వేడుకున్నారు. శివాల యాల్లో దేవదేవునికి భక్తుల అభిషేకాలు, పంచామృతాలతో సందడిగా మారింది. శివునికి ఇష్టమైన బిల్వపత్రం, ఉసిరి కాయ, ఉసిరి ఆకుతో ప్రత్యేక పూజలు చేశారు.

జూలపల్లి: మండలకేంద్రలోని శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంతోపాటు గ్రామాల్లోని ఆలయాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారలకు ప్రత్యేకపూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. బీజేపీ నాయకుడు నల్ల మనోహ ర్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టి నాయకులు మెతుకు కాంతయ్య కుటుంబ సభ్యులు,పలువురు ప్రత్యేకపూజలు చేసి తమ మొక్కులు తీర్చుకున్నారు. మెతుకు కాంతయ్య భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ పొట్యాల మల్లేశం, నాయకులు సిరి కొండ కొమురయ్య, రాగల్ల రవి, మేర శ్రీనివాస్ పలువురు పల్గొన్నారు.

మంథని/మంథనిరూరల్: శివ-కేశవులకు అత్యంత ప్రీతిపాత్రమైన కార్తీకపౌర్ణమిని బుధవారం ప్రజలంతా వైభవంగా జరుపుకున్నారు. మంథని శివారులోని పవిత్ర గోదావరినదిలో తెల్లవారు జాము నుంచి భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. వేదపండితులతో సంకల్పం చెప్పించుకొని వారికి ఉసిరికాయతో పాటు దీపాలు, ఇతర వస్తువులు దానంగా సమర్పించారు. అనంతరం నదీ తీరంలో గోదావరిమాతకు, సైకతలింగాలతో శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో, ఉసిరిక చెట్టు, ఇంటివద్ద తులసికోటకు పూజలు నిర్వహించారు. గోదావరినది తీరంలోని శ్రీగౌతమేశర్వాలయంలో రాత్రి శ్రీగౌతమేశ్వరస్వామి-పార్వతీ అమ్మవార్ల కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. గోదావరి మాతకు రాత్రి మహాహారతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. మహిళలు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. ఇంట్లో, ఆలయాల్లో సాయంత్రం నుంచి రాత్రి వరకు దీపాలు వెలిగించారు. ఆలయాల్లో జ్వాల తోరణాన్ని వెలిగించారు.

వైభవంగా లక్ష బిల్వార్చన

పాలకుర్తి: ఓం నమశ్శివాయ.. హరహర శంభోశంకర మహదేవా.. శివోహం అంటూ భక్తుల నామస్మరణతో కుక్కలగూడూర్ శివాలయం ప్రాంగాణం పరిసర ప్రాంతాలు మారుమోగాయి. బుధవారం కార్తీక ఫౌర్ణమిని పురస్కరించుకొని వందలాది భక్తుల సమక్షంలో ఈశ్వరునికి మారేడుదళాలతో లక్ష బిల్వార్చన నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు తమ మారేడు దళాలతోపాటు కొబ్బరికాయలు కొట్టి తమతమ కోర్కెలు నెరవేరాలని పరమశివున్ని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు.

ఖనిలో జ్వాలాతోరణం..

కోల్‌సిటీటౌన్: కార్తీక పౌర్ణమి పర్వదిన వేడుకలు బుధవారం గోదావరిఖనిలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గోదావరి స్నానాలు ఆచరించి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజామున కోదండరామాలయం, శివాలయాల్లో ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం కోదండరామాలయం, శివాలయాల్లో వేలాదిమంది భక్తులు దేవతమూర్తులను దర్శించుకొని ఆలయంలో దీపాలు వెలిగించి అర్చకులకు దీపదానాలు చేశారు. ఆలయకమిటీ, సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఆలయాల్లో భక్తులతో కిటకిటలాడాయి. కోదండ రామాలయం శివాలయంలో కార్తీకపౌర్ణమి సంద ర్భంగా బుధవారం సాయంత్రం జ్వాలాతోరణ ఉత్సవం కన్నులపండువగా నిర్వహించారు. ఆలయ కమిటీచైర్మన్ గట్ల రమేష్, అర్చకులు అత్తెణ చంద్రశేఖరశర్మ జ్వాలా తోరణాన్ని వెలిగించారు. శివాలయం ప్రాంగణం శివ నామస్మరణతో మార్మోగింది. అధిక సంఖ్యలో భక్తులు జ్వాలాతోరణంలో నుంచి శివాలయంలోకి వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయక్లర్క్ సుధాకర్, కమిటీ సభ్యులు దశరథం, పంజ శ్రీనివాస్, స్వరాజ్ కృష్ణ, శ్రీకాంత్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా నుంచి కీలక పొలిటికల్ డెవలప్‌మెంట్.. వంశీ ఈజ్ బ్యాక్..



వల్లభనేని వంశీ.. ఆంధ్రా రాజకీయాల్లో పరిచయం అక్కర్లేని పేరు. 2019లో టీడీపీ తరుపున గెలిచిన ఆయన.. ఆ తర్వాతి కాలంలో వైసీపీ సానుభూతిపరుడిగా మారాడు. అంతేనా.. టీడీపీ అగ్ర నేతలపై తన మార్క్ కామెంట్స్‌తో కాకరేపారు. కట్ చేస్తే.. 2024 ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాతి కాలంలో.. వంశీపై దాదాపు 17 కేసులు నమోదు కావడంతో, ఆయన జైలు శిక్ష అనుభవించాల్సి వచ్చింది. ఒక దశలో అసలు వంశీ బయటకు వస్తారా అని అనుకునే పరిస్థితి ఏర్పడింది. జైలులో కొన్ని నెలలు గడిపిన అనంతరం బెయిల్‌పై బయటకు వచ్చిన వంశీ, ఆ తర్వాత రాజకీయాలకు దూరంగా ఉంటూ ప్రశాంత జీవితాన్ని గడిపారు. బాగా సన్నబడి.. జుట్టుకు కలర్ వేయకుండా పూర్తిగా మారిపోయిన వంశీ.. ఆ తర్వాత కూడా అదే లుక్ కంటిన్యూ చేశారు. ఏ కార్యక్రమాల్లోనూ పాల్గొనకుండా, ఇంటికే పరిమితమై కోర్టు కేసులపైనే దృష్టిని కేంద్రీకరించారు. ఒక దశలో ఆయన వైఎస్సార్‌సీపీని వదిలి, రాజకీయాలనుంచి పూర్తిగా తప్పుకుంటారని వార్తలు కూడా వినిపించాయి. అయితే తాజా పరిస్థితులు చూస్తుంటే.. అవన్నీ కేవలం రూమర్స్‌గానే కనిపిస్తున్నాయి. ఇన్నాళ్లు స్తబ్దుగా ఉన్న ఆయన ఇప్పుడు మళ్లీ రాజకీయాల్లో క్రమంగా చురుకుగా మారుతున్నారు. తాజాగా వంశీ, వైఎస్సార్‌సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కృష్ణా జిల్లా పర్యటనలో పాల్గొని అందరినీ ఆశ్చర్యపరిచారు. గూడూరు ప్రాంతంలో జగన్‌తో కలిసి కారులో పంట నష్టాలను పరిశీలించిన వంశీని చూసి, ఆయన మళ్లీ రాజకీయాలను సీరియస్‌గా తీసుకుంటున్నారనే అభిప్రాయం అనుచరుల్లో నెలకొంది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో యూసుఫ్ గూడలో కాంగ్రెస్ ప్రచారం

## ఉత్సాహంగా - టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి నాయకత్వంలో ఇంటింటి ప్రచారం







**నమస్తే హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం వేగం అందుకుంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్‌గూడ డివిజన్ పరిధిలో డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రజలను నేరుగా కలుసుకుని నవీన్ యాదవ్ కి మద్దతు ఇవ్వాలని కోరారు.

ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ:-

జూబ్లీహిల్స్ అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించాలి. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల కోసం కష్టపడే ప్రభుత్వం అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రజల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న పనులు ప్రతి కుటుంబానికి చేరాయి, అని పేర్కొన్నారు. ప్రచార సమయంలో నాయకులు మహిళలకు, యువతకు, వృద్ధులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ తెచ్చిన అభివృద్ధి, పారదర్శక పాలనను కొనసాగించేందుకు నవీన్ యాదవ్ ని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

యూసుఫ్‌గూడ ప్రాంతంలో కాంగ్రెస్ ప్రచారం ఉత్సాహంగా సాగి ప్రజల్లో విస్తృత స్పందన లభించింది. నాయకులు, కార్యకర్తలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో జరిగిన కార్నర్ మీటింగ్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** ఈ రోజు జూబ్లీహిల్స్ పరిధిలో జరిగిన రోడ్‌షో కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనడం జరిగింది..,అలాగే రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొరివి పరమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు శేఖర్, రాజు, కళ్యాణ్, సంపత్, అఖిల్, వీరేష్, స్నేహల్ తదితర యువజన నాయకులు కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన కార్నర్ మీటింగ్స్, రోడ్‌షోలలో యువత ఉత్సాహంగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. యూత్ కాంగ్రెస్ శాఖ సమన్వయంతో యువ నాయకులకు ప్రజానీకంలో మంచి గుర్తింపు లభించింది. పార్టీ నాయుకత్వం, యువోద్యమం చురుగ్గా పనిచేస్తున్నదని ప్రజలకు కనిపించింది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రచారం వేగం

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వంలో జోరుగా పార్టీ చేరికలు







**నమస్తే హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఉత్సాహంగా సాగుతోంది. ప్రజల మద్దతు విస్తృతంగా లభిస్తున్న ఈ తరుణంలో, పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి తమదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు.

బోరబండ డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారాలతో పాటు పార్టీ విస్తరణ కార్యక్రమాలు కూడా ఊపందుకున్నాయి. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ శక్తి మరింతగా పెరుగుతోంది.

ఈ సందర్భంగా బోరబండ డివిజన్ నాయకుడు శివకుమార్ గుప్తా గారి ఆధ్వర్యంలో, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కి చెందిన 25 మంది యువకులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ కుటుంబంలోకి చేరిన వారికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ:-

జూబ్లీహిల్స్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. అభివృద్ధి, పారదర్శకత, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం. కొత్తగా పార్టీలో చేరిన నాయకులకు గౌరవప్రదమైన స్థానం ఇవ్వబడుతుంది. కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్కరికీ అవకాశాలు సమానంగా ఉంటాయి. కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆశయాల ప్రతిరూపం. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాము. జూబ్లీహిల్స్‌లో ఈ ఎన్నిక కాంగ్రెస్ విజయానికి నాంది అవుతుంది, అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ ప్రతినిధులు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

బోరబండ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం కనిపించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయం అని కార్యకర్తలు విశ్వాసం వ్యక్తం చేశారు.

# మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రామ్మోహన్ రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** మొంథా తుఫాన్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం తక్షణమే స్పందించి అధికారులను క్షేత్ర స్థాయిలో పర్యటింపజేసి రైతులను పరామర్శించి రైతులను ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి కోరారు.ఈరోజు తొర్రూరు మండలం లోని అమ్మాపురం గ్రామంలో మొంథా తుఫాన్ వల్ల తీవ్రంగా నష్టం వాటిల్లిన పంట పొలాల్లో పర్యటించి పరిశీలించారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావం పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా రైతాంగాన్ని నిండా ముంచింది అని,ఆరుగాలం కష్టించి రాత్రనక పగలనక పండించిన పంట తీరా చేతికొచ్చే సమయానికి అకాల వర్షాలు రైతులను దారుణంగా దెబ్బ తీశాయని,మొంథా తుఫాన్ వల్ల రైతులు అన్ని విధాలా తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు పదివేల రూపాయలు నష్టపరిహారం ప్రకటించడం సరికాదని అవి రైతులకు ఏమూలకూ సరిపోవని, జరిగిన నష్టం చాలా పెద్దదని ఎకరాకు యాబై వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.పాలకుర్తి నియోజకవర్గంలో రైతాంగం తీవ్రంగా ఇబ్బందులు పడుతుంటే ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో బిజీబిజీగా ఉంది అని,ఇది చాలా దుర్మార్గం అని నమ్మి ఓట్లేసిన రైతులను నట్టేట ముంచిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి రైతాంగం సిద్ధం గా ఉన్నారని ఆయన తెలిపారు.మొంథా తుఫాను కారణంగా జరిగిన నష్టాన్ని బీజేపీ రాష్ట్ర నాయకత్వం మరియు కేంద్ర మంత్రి వర్యులు కిషన్ రెడ్డి మరియు బండి సంజయ్ ల సహాయం తో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ధృష్టికి తీసుకెళ్లి జాతీయ విపత్తుగా భావించి రైతులకు నష్టపరిహారం చెల్లించే విధంగా తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.రాబోయే రోజుల్లో పాలకుర్తి నియోజకవర్గ ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకొంటూ ప్రజల పక్షాన నిలబడి పోరుబాట పడుతామని, ప్రజా ఉద్యమాలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్, తొర్రూరు రూరల్ మండలం అద్యక్షుడు గట్టు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, జిల్లా మాజీ కార్యదర్శి,మాజీ కౌన్సిలర్ కొలుపుల శంకర్, అలిసేరి రవిబాబు, బొచ్చు సురేష్, కట్టోజు భాస్కరా చారి,దేవరకొండ విష్ణువర్ధన్ చారి,రాయపురం రాజ కుమార్, గడల శేఖర్,పప్పుశెట్టి సంతోష్,కొండ యాకన్న, గుగులోత్ భాస్కర్ నాయక్,ధరావత్ శ్రీనివాస్,సిహెచ్.విజయ్ కుమార్, గుండా సురేష్,గట్ల భరత్, నూకల నవీన్, శీలం శ్రీనాథ్,ఛలపతి రాజ్,సిరిపాటి విశాల్, కిన్నెర రాజ్ కుమార్, శివ గణేష్, చలువాది సత్యనారాయణ,తాటి జగదీష్,ధరావత్ తేజస్, సిహెచ్.శ్రీనివాస్, అశోక్ , సురేష్ నాయక్ ,గంధం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.100కోట్లతో ఉద్యాన క్లస్టర్

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సరికొత్త నిర్ణయం

## ఆయా వర్గాల ప్రతినిధులతో అధికారుల వర్క్‌షాప్

## ఉద్యాన పంట ఉత్పత్తులకు విలువ జోడింపు ప్రధానాంశం




ఒంగోలు, నవంబరు 5 ఉద్యాన పంట ఉత్పత్తులకు విలువ పెంపు ద్వారా రైతులకు అధిక ఆదాయం లభించేలా క్లస్టర్ విధానం అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సిద్ధమయ్యాయి. ఈ ఏడాది నుంచి అమలు చేయనున్న విధానంలో ఉద్యాన పంటలు అధికంగా ఉండే జిల్లాల్లో గరిష్ఠంగా రూ.100 కోట్లతో క్లస్టర్ల ఏర్పాటుకు ప్రభుత్వాలు భారీ సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించాయి. అందులో మన జిల్లా కూడా ఎంపికైంది. క్లస్టర్ ఏర్పాటుకు ముందుకొచ్చే వారిని గుర్తించేందుకు అధికారులు మంగళవారం ప్రత్యేక వర్క్‌షాపు నిర్వహించారు. ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గోపీచంద్ నేతృత్వంలో స్థానిక కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన కోల్డ్ స్టోరేజీ యజమానులు, ఆ రంగంలో ఉన్న అభ్యుదయ పారిశ్రామిక వేత్తలు, ఎగుమతిదారులు, తోటల సాగుపై రైతులను ప్రోత్సహించే స్వచ్ఛంద సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. హార్టికల్చర్ మిషన్ రాష్ట్ర డైరెక్టర్ వై.విద్యాశంకర్, నాబార్డు డీజీఎం రవికుమార్, ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసులు, ఉద్యాన పంటల శాస్త్రవేత్త ఎం.రవీంద్రబాబులు హాజరై పలు అంశాలను వివరించారు.

### 40శాతం రాయితీ

ప్రధానంగా ఉద్యాన పంటల క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన విధి విధానాలు, కేంద్ర, రాష్ట్ర హార్టికల్చర్ మిషన్ల ద్వారా అందే రాయితీలను అధికారులు వివరించారు. సాంకేతిక సలహాలు, ఉద్యాన పంటల సాగు పెంపు, తక్కువ ఖర్చుతో అధిక ఉత్పత్తి, ప్రాసెసింగ్, ఎగుమతులు, యూనిట్ ఏర్పాటు వల్ల రైతులకు జరిగే మేలు, యూనిట్ ఏర్పాటుకు నిధుల సమీకరణ తదితరాలను వెల్లడించారు. క్లస్టర్ యూనిట్ ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలు మూడు మాసాల్లో సమగ్ర వివరాలతో ప్రభుత్వానికి దరఖాస్తు చేయాల్సి ఉంది. గరిష్ఠంగా రూ.100 కోట్లతో క్లస్టర్ ఏర్పాటుకు అవకాశం ఉందని, అందులో 40శాతం రాయితీ లభిస్తుందని ఉద్యాన శాఖ ఏడీ గోపీచంద్ తెలిపారు.

# రైతులు అధైర్య పడవద్దు... అండగా ఉంటాం

**మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన ఏ.ఈ.ఓ దండు సంధ్య, డివిజన్ అధ్యక్షుడు వస్కుల నాగరాజు**



**నమస్తే హైదరాబాద్ :** హనుమకొండ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం కాజీపేట మండలంలో వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి, కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు మొంథా తుఫాన్ కారణంగా, మడికొండ 46వ డివిజన్ కు చెందిన, వస్కుల కుమారస్వామి అనే రైతు, తన రెండున్నర ఎకరాల, వరి పంట పూర్తిగా నీలమట్టమయింది, వరద కారణంగావరి పంట పూర్తిగా దెబ్బతింది. ఈ విషయాన్ని.46వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ వస్కులశంకర్, 46వ డివిజన్ అధ్యక్షుడు వస్కుల నాగరాజు లకు తెలియజేశారు, వెంటనే ఈ విషయాన్ని వ్యవసాధికారి ఏ.ఈ.ఓ దండు సంధ్య మేడం కి తెలియజేయగా ఆమె వచ్చి, రైతు పొలాన్ని ప్రత్యక్షంగా చూసి పంట నష్టపరిహారం ఇప్పిస్తామని, సంబంధిత అధికారులతో మాట్లాడి నష్టపరిహారం వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు.

# ధ్వంసమైన రోడ్లకు మహర్దశ -సి.ఆర్.ఆర్ నిధులు మంజూరు

## మూడు కోట్లతో రహదారి పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,శంకుస్థాపన





**నమస్తే హైదరాబాద్ :** ఇటీవలి వర్షాలతో పాలకుర్తి మండల పరిధిలోని పలు గ్రామాల రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ముఖ్యంగా వాల్మీడి, ముత్తారం గ్రామాల మధ్య ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా పాడైపోయి, గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా అస్తవ్యస్తమయ్యాయి. రైతులు తమ పంటలను మార్కెట్‌కు తరలించలేక ఇబ్బందులు పడగా, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడం కష్టమైపోయింది. ఈ పరిస్థితిని గమనించిన పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి వెంటనే స్పందించారు.ప్రజల సమస్యను ప్రత్యక్షంగా తెలుసుకుని, అధికారులు మరియు ప్రజాప్రతినిధులతో సమావేశమై తక్షణ చర్యలు చేపట్టారు. రహదారి మరమ్మత్తులకు అవసరమైన నిధులు సమకూర్చి, సుమారు మూడు కోట్ల రూపాయల వ్యయంతో కొత్త రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.బుధవారం ఉదయం వాల్మీడి వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా పాల్గొని శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల మధ్య రహదారులు ప్రజల జీవన ధార. ఈ రహదారి ద్వారా వాల్మీడి, ముత్తారం, పరిసర గ్రామాల ప్రజలు రోజువారీ రాకపోకలు సాగిస్తారు. వర్షాల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న ఈ రోడ్లను నాణ్యమైన పదార్థాలతో మళ్లీ నిర్మించడానికి ప్రభుత్వం నుంచి మూడు కోట్ల నిధులను కేటాయించాం. ప్రజలకు ఇబ్బంది లేకుండా పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులు పర్యవేక్షణ చేయాలి, అని తెలిపారు. నా ప్రాధాన్యం ప్రజల సౌకర్యం. పాలకుర్తి నియోజకవర్గంలో ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వాటి పరిష్కారానికి నేను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటాను. ప్రజల విశ్వాసానికి తగ్గట్టుగా పనిచేస్తాను. వర్షాల వల్ల దెబ్బతిన్న ఇతర గ్రామాల రహదారులు, కాలువలు, డ్రైనేజీ వ్యవస్థల పునర్నిర్మాణ పనులు కూడా త్వరలో ప్రారంభమవుతాయి, అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామస్తులు ఎమ్మెల్యే వెంట స్పందనకు సంతోషం వ్యక్తం చేస్తూ వర్షాల వల్ల నెలలుగా రోడ్లు పాడైపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఇప్పుడు మా సమస్యను గుర్తించి తక్షణ చర్యలు తీసుకున్న యశస్విని రెడ్డి కి కృతజ్ఞతలు, అని తెలిపారు..

ప్రజల నుంచి వచ్చిన సానుకూల స్పందనతో రోడ్ల మరమ్మత్తు పనులు త్వరలోనే పూర్తవుతాయని అధికారులు తెలిపారు. పనుల నాణ్యతపై క్రమానుగత పర్యవేక్షణ ఉంటుందని, ధ్వంసమైన రహదారుల స్థానంలో కొత్త రహదారులు త్వరలోరూపుదిద్దుకుంటాయని పేర్కొన్నారు.పాలకుర్తి మండలంలో ప్రజల జీవన సౌకర్యాలను మెరుగుపరిచే క్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేపట్టిన ఈ చర్యను స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు. గ్రామీణ అభివృద్ధికి ఈ రహదారి కీలక పాత్ర పోషించనుంది.

# విజ్ఞానమా? విలాసమా?

**ఏడాదిలో మూడుసార్లు పర్యటనలు**
**ఒక్కోసారి రూ.60 లక్షలు ఖర్చు**
**పైగా ఎలక్ట్రిక్ పరికరాల కొనుగోలు**
**తిరిగొచ్చి చేసిందేమీ లేదు..!**
**కోట్ల ప్రజాధనం దుర్వినియోగం**
**రేపటి యాత్రకు బ్రేక్**




**నమస్తే హైదరాబాద్ :** నగరాభివృద్ధికి నిధుల కేటాయింపునకు దిక్కులు చూస్తున్న కార్పొరేషన్‌లోని వైసీపీ పాలకపక్షం రూ.కోట్లు ఖర్చుపెట్టి విజ్ఞాన యాత్రలకు మాత్రం సిద్ధమవుతోంది. కార్పొరేటర్ల విజ్ఞాన యాత్ర పేరిట ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోంది. ఇలా యాత్రలకు వెళ్లినవారు అక్కడ చూసిన అభివృద్ధి, ఇతర అంశాలను నగరంలో ఎక్కడైనా అమలు చేస్తున్నారా అంటే ప్రశ్నార్థకమే. విజ్ఞానయాత్ర అంటూ విహార యాత్రలు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇన్ని టూర్లా..?ఈ ఏడాది ఏప్రిల్ 21 నుంచి 15 రోజులు వివిధ ప్రాంతాలకు సుమారు 40 మంది కార్పొరేటర్లు వెళ్లారు. దాని నిమిత్తం సుమారు రూ.60 లక్షలు ఖర్చు చేశారు. ఇకపై యాత్ర ఉండదంటూ గత ఆగస్టులో కార్పొరేటర్లంతా ఎలక్ట్రికల్ పరికరాలు కొన్నారు. వాటి విలువ సుమారు రూ.60 లక్షలు ఉంటుంది. పట్టుమని రెండు నెలలు గడవక ముందే మళ్లీ విజ్ఞానయాత్ర అంటూ పలువురు కార్పొరేటర్లు స్టాండింగ్ కమిటీలో ప్రతిపాదన పెట్టి ఆమోదించుకున్నారు. కాగా, ఏడాదిలో మూడుసార్లు యాత్రలేమిటంటూ నగరవాసులు మండిపడుతున్నారు. నగరాభివృద్ధికి సకాలంలో బిల్లులు చెల్లించేందుకు మీనమేషాలు లెక్కిస్తున్న అధికారులు, కార్పొరేటర్లు విజ్ఞాన యాత్రలు అనగానే వెంటనే గ్రీన్‌సిగ్నల్ ఇవ్వటాన్ని విమర్శిస్తున్నారు. ఏప్రిల్‌లో సుమారు 40 మంది యాత్రకు వెళ్లగా, పదిమంది వెనక్కి వచ్చారు. దానివల్ల అదనంగా సొమ్ము ఖర్చు అయ్యింది. నగరాభివృద్ధికి దోహదపడేలా కాకుండా, ఒకరిపై ఒకరు గొడవలు పడి మధ్యలోనే వెనక్కి వచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు.

ఈసారి యాత్రకు బ్రేక్ ఈనెల 6న విజ్ఞాన యాత్ర వెళ్లేందుకు కార్పొరేటర్లు మరోసారి సిద్ధమయ్యారు. ప్రజల నుంచి విమర్శలు రావడంతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వైసీపీ కార్పొరేటర్లు ఏకపక్షంగా వ్యవహరించడంతో యాత్రపై విమర్శలు వచ్చాయి. దీంతో ఈ యాత్రకు బ్రేక్ వేశారు. ప్రభుత్వం కూడా దీన్ని సీరియస్‌గా తీసుకుంది. వైసీపీకి చెందిన ఓ కార్పొరేటర్ స్వలాభం, కమీషన్ల కోసం విజ్ఞాన యాత్ర అంశాన్ని తీసుకొచ్చి ఆమోదించుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై స్థానిక ప్రజాప్రతినిధులు కమిషనర్‌తో పాటు అధికారులపై మండిపడినట్లు సమాచారం.

# తెలంగాణ రాష్ట్ర దండోరా ఐక్యవేదిక దళితుల ఆత్మీయ సమావేశం

## ముఖ్య అతిథులుగా మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, తుమ్మల నాగేశ్వరరావు, ఒకటి శ్రీహరి, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు









**నమస్తే హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా ఈనెల 11వ తేదీన సీరియల్ నెంబర్.2 పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని జవహర్ నగర్ బస్తీ లో తెలంగాణ రాష్ట్ర దండోరా ఐక్య వేదిక దళితుల ఆత్మీయ సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథిలుగా మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, తుమ్మల నాగేశ్వరరావు, వాకటి శ్రీహరి లతో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. ఈ సందర్భంగా మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, తుమ్మల నాగేశ్వరరావు, వాకటి శ్రీహరి,లు మాట్లాడుతూ:-

దళితుల అభివృద్ధి, గౌరవం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో దళితబంధు, ఇల్లు పథకం, ఉచిత విద్యుత్ వంటి పథకాల ద్వారా సామాజిక న్యాయం సాధించే దిశగా కృషి చేస్తున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ విజయం కాంగ్రెస్ ప్రభుత్వానికి మరింత బలం చేకూరుస్తుంది. అందుకే ప్రతి ఓటరు ఈ నెల 11వ తేదీన సీరియల్ నెంబర్ 2 పై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని ఘన విజయం సాధింపజేయాలని మంత్రులు పిలుపునిచ్చారు. దళితుల అభ్యున్నతికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం రూపకల్పన చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారిని గెలిపించి జూబ్లీహిల్స్‌లో అభివృద్ధి కొనసాగించే బాధ్యత అందరికీ ఉందని పేర్కొన్నారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ:-

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ప్రజాస్వామ్యానికి, దళిత బహుజన సమాజ ఆత్మగౌరవానికి నిదర్శనం కావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దళిత, గిరిజన, మైనారిటీ సంక్షేమానికి కట్టుబడి ఉందని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి పునాదులు వేస్తున్నామని పేర్కొన్నారు.

అభ్యర్థి నవీన్ యాదవ్ ప్రజల మధ్య మమకారంతో, సేవా తపనతో ఉన్న నాయకుడని, ఆయన్ని భారీ మెజారిటీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బలాన్ని చేకూర్చాలని కోరారు. దళితుల సమస్యల పరిష్కారం కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని, భవిష్యత్తులో మరింత న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో దళిత బహుజన సమాజానికి చెందిన ప్రజలు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో దళిత సంఘం నాయకులు, సభ్యులు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆక్రమించారు.. దున్నేశారు!

**నమస్తే హైదరాబాద్ :** కురిచేడు, నవంబరు 5 : కురిచేడు మండలం ఆవుల మంద పంచాయతీ పరిధిలో పశువుల మేత పోరంబోకు భూమిని వారం రోజుల నుంచి కొంతమంది ఆక్రమించి దున్నుతున్నారు. దీంతో మూగజీవాలకు గ్రాసం చిక్కదని గ్రామస్థులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ రజనీకుమారి ఆ భూములను పరిశీ లించారు. ఆక్రమణదారులకు హెచ్చరికలు జారీ చేసి బోర్డు ఏర్పాటు చేయించారు. కురిచేడు మండలం ఆవులమంద పంచాయతీ పరిధి కొత్తూరు గ్రామ సమపంలో కొండబోడు అనుకుని సర్వే నంబరు 140లో 124.91 ఎకరాల పశువుల మేత పోరంబోకు భూమి ఉంది. వారం రోజుల నుంచి కొందరు ఆ భూమిని



ఆక్రమించే యత్నాలు చేస్తున్నారు. ఒక్కొక్కరుగా చెట్లు పీకి చదును చేశారు. మరి కొంతమంది ఇది మాది అంటూ హద్దులు ఏర్పాటు చేసుకున్నారు. ఒకరిని చూసి మరొకరు పంటల సాగుకు దిగారు. మేత పోరంబోకు భూమి పూర్తిగా అన్యాక్రాంతమైతే గ్రామంలో పశువులకు గ్రాసం లేకుండా పోయే పరిస్థితి ఎదురవుతుంది. దీంతో పోరంబోకు భూమి ఆక్రమణ విషయమై కొంత మంది గ్రామస్థులు జిల్లా అధికారులకు సమాచారం ఇచ్చారు. ఈనేపథ్యంలో తహసీల్దార్ రజనీకుమారి మంగళవారం ఆవులమంద గ్రామ పరిధిలో కబ్జాకు గురైన పశువుల మేత పోరంబోకు భూమిని పరిశీలించారు. అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు. ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే క్షమించేది లేదని హెచ్చరించారు. ఆక్రమణదారులకు ప్రభుత్వ భూమి ఆక్రమణల చట్టం 1905 ప్రకారం ఫాం-7లో నోటీసులు ఇస్తున్నట్లు ఆమె తెలిపారు.

# సినిమా



## 40 ప్లస్‌లోనూ తగ్గని క్రేజ్

సినిమా ఇండస్ట్రీలో కొన్ని సార్లు విచిత్రమైన కాంబినేషన్లు సెట్ అవుతుంటాయి. ముఖ్యంగా హీరో, హీరోయిన్ల జోడీ విషయంలో తరచుగా ఇలా జరుగుతుంటుంది. ఒక సినిమాలో హీరోతో కలిసి ఆడిపాడిన హీరోయిన్ మరో సినిమాలో అదే హీరోకు చెల్లెలిగా, అక్కగా లేదా మరో పాత్రలో కనిపించవచ్చు. అలాగే ఒక హీరోకు లవర్‌గా, భార్యగా నటించిన హీరోయిన్.. మరో సినిమాలో మరో హీరోకు అక్కగానో, అమ్మగానో నటిస్తుంది. ఇందులో ఆశ్చర్యపోవాల్సిన విషయమేమీ లేదు కానీ సినిమా ఇండస్ట్రీలో అప్పుడప్పుడు కొన్ని కాంబినేషన్లు చిత్ర విచిత్రంగా ఉంటాయి ఉదాహరణకు ఇప్పుడు మనం మాట్లాడుకోబోతున్న హీరోయిన్ ఒక సినిమాలో ప్రభాస్ తో రొమాన్స్ చేసింది. కానీ మరో సినిమాలో ప్రభాస్ కంటే వయసులో పెద్ద వాడైన హీరోకు తల్లిగా నటించింది. ఆ హీరోయిన్ మరెవరో కాదు లేడీ సూపర్ స్టార్ నయనతార.ప్రభాస్‌తో కలిసి యోగి సినిమాలో నటించింది నయనతార. వినాయక్ తెరకెక్కించిన ఈ యాక్షన్ ఎంటర్ టైనర్ మూవీ పెద్దగా ఆడలేదు. కానీ ప్రభాస్- నయన తార జోడీకి మంచి మార్కులే పడ్డాయి. ఇక బాలయ్యతో కలిసి సింహా సినిమాలో నటించింది నయనతార. ఇందులో బాలయ్య డ్యూయెల్ రోల్‌లో నటించాడు. ఇందులో ప్లాష్ బ్యాక్ లో వచ్చే బాలకృష్ణకు భార్యగా నటించింది. అలాగే కొడుకు బాలకృష్ణకు తల్లిగా నటించింది. అలా ఈ లేడీ సూపర్ స్టర్ బాలయ్యకు తల్లిగా, ప్రభాస్‌కు జోడీగా నటించింది.కాగా సినిమా ఇండస్ట్రీలో అతి సుదీర్ఘ కాలం పాటు కెరీర్ కొనసాగిస్తోన్న హీరోయిన్లలో నయన తార ఒకరు. 40 ప్లస్ లోనూ అదే అందం, అదే క్రేజ్ తో లేడీ సూపర్ స్టార్ గా వెలుగొందుతోందీ అందాల తార. ప్రస్తుతం చిరంజీవి మన శంకర వర ప్రసాద్ గారు సినిమాలో నటిస్తోంది నయన తార. అనిల్ రావిపూడి తెరకెక్కిస్తోన్న ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే చాలా భాగం పూర్తయ్యింద. మీసాల పిల్ల సాంగ్ కూడా చార్ట్ బస్టర్ గా నిలిచింది. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ఈ మెగా మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో పాటు మరికొన్ని క్రేజీ ప్రాజెక్టులు ఈ ముద్దుగుమ్మ చేతిలో ఉన్నాయి.





## పొట్టు మినపప్పు తింటే పుట్టెడు లాభాలు..

పొట్టు మినపప్పు, అనగా గింజ తొక్కు తొలగించకుండా ఉంచిన మినపప్పు. పొట్టు మినపప్పులో ఉండే పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. పొట్టు మినపప్పులో ఉండే బి-విటమిన్లు , ఇతర ఖనిజాలు మెదడు ఆరోగ్యానికి ఉపయోగపడతాయి. ఇది మానసిక ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండటం వలన పొట్టు మినపప్పు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది హృదయ సంబంధిత వ్యాధులను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

మినపప్పు అంటేనే పోషకాల గని. వీటిలో ప్రొటీన్లు, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఫైబర్, మెగ్నీషియం, ఐరన్, పొటాషియం, పాస్పరస్, కాల్షియంతోపాటు ఎన్నో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. మినపప్పులో ఫైబర్ అధికంగా ఉంటుంది. దీనిని ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల జీర్ణక్రియను మెరుగు పరచుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ పప్పు కేవలం వంటకాల రుచిని పెంచడం మాత్రమే కాదు.. దీనిని తీసుకోవడం వల్ల బోలెడు హెల్త్ బెనిఫిట్స్ పొందవచ్చు. అందుకే ఈ పప్పును పోషకాల గని అని అంటారు.

డయాబెటిస్ సమస్యతో బాధపడుతున్న వారు.. మినప పప్పుతో చేసిన వంటకాలు ప్రతీ రోజు డైట్?లో చేర్చుకుంటే మంచి ప్రయోజనం ఉంటుందంటున్నారు. పొట్టు మినపప్పుతో మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చని చెబుతున్నారు. పొట్టు తీయని మినప పప్పును తీసుకుంటే మరింత ఎక్కువ ప్రయోజనకరం. ఈ పప్పులో పుష్కలంగా ఉండే ఫైబర్, ప్రొటీన్లతో పాటు ఇతర పోషకాలు రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్లో ఉంచడానికి చాలా బాగా సహాయపడతాయంటున్నారు.మినప పప్పులో ఐరన్ పుష్కలంగా ఉండటం వల్ల రక్తహీనతను తగ్గించడానికి ఇది చాలా బాగా సహాయపడుతుందని చెబుతున్నారు. ఈ పప్పు.. కిడ్నీల సంరక్షణకు మరింత మంచిది. మినప పప్పులో సమృద్ధిగా ఉండే కాల్షియం, పాస్పరస్ ఎముకల ఆరోగ్యానికి ఎంతగానో తోడ్పడతాయి. ఇది బరువు తగ్గాలనుకునే వారికి మరింత మంచిది. మినప పప్పు చర్మ సౌందర్యాన్ని పెంపొందించడానికి ఉపయోగపడుతుంది.ఈ పప్పులోని పోషకాలు సన్ టాన్స్, మొటిమలు, ఇతర చర్మ సమస్యలను తగ్గించడంలో ప్రభావవంతంగా పని చేస్తాయి. ఈ పప్పుతో జుట్టు సంరక్షణకు మేలు జరుగుతుంది.

పొట్టు మినపప్పు ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే పప్పులలో ఒకటి. ఇది పోషక పదార్థాల్లో సమృద్ధిగా ఉండి ఆరోగ్యాన్ని పెంపొందించడంలో సహాయపడుతుంది. పొట్టు మినపప్పులో ఉండే పోషకాలు శరీర కండరాల అభివృద్ధి కోసం అత్యవసరమైన ప్రోటీన్లు సమృద్ధిగా ఉన్నాయి. జీర్ణశక్తి కోసం దీనిలో ఉన్న ఆహార ఫైబర్ ఉపయోగపడుతుంది.

పొట్టు మినపప్పులో ఫైబర్ అధికంగా ఉండడం వలన జీర్ణవ్యవస్థ సజావుగా పనిచేస్తుంది. పేగుల్లో వ్యర్థాలను సులభంగా బయటకు పంపే విధంగా ఇది సహాయపడుతుంది. రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. దీనిలో ఉండే క్యాల్షియం, మెగ్నీషియం, ఎముకల ఆరోగ్యానికి పెంపొందిస్తాయి. %దీ% విటమిన్లు సమృద్ధిగా లభిస్తాయి. ఐరన్ అధికంగా ఉండటం వలన రక్తహీనత సమస్యతో బాధపడే వారికి ఇది మంచిదిగా పనిచేస్తుంది. గర్భిణీ స్త్రీలు కూడా దీనిని తీసుకోవడం వల్ల ఉపయోగాలు పొందవచ్చు.



## క్యారెట్ జ్యూస్‌తో ఖతర్నాక్ బెనిఫిట్స్.

శీతాకాలంలో క్యారెట్ జ్యూస్ తాగడం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా పనిచేస్తుంది. క్యారెట్ జ్యూస్ కళ్ళు, చర్మం, గుండె, కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. దీనిలోని బీటా-కెరోటిన్, విటమిన్ ఎ రోగనిరోధక శక్తిని పెంచుతాయి. శరీరాన్ని నిర్విషీకరణ చేస్తాయి. శీతాకాలపు ఎండలో ఆరోగ్యకరమైన పానీయం కోసం క్యారెట్ జ్యూస్ బెస్ట్. శీతాకాలంలో లభించే స్ఫుటమైన, రంగురంగుల క్యారెట్లు మీ సలాడ్ ప్లేట్‌కు అందాన్ని జోడించడమే కాకుండా ఆరోగ్య టానిక్‌ను కూడా అందిస్తాయి.

క్యారెట్లలో కెరోటినాయిడ్లు, ఫ్లేవనాయిడ్లు, పాలిఅసిటిలీన్లు, విటమిన్లు, ఖనిజాలు వంటి పోషకాలు ఉంటాయి. ఇవి శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. వాటి యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ సమ్మేళనాలు శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి. రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. క్యారెట్‌లోని బీటా-కెరోటిన్ శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. ఇది చర్మ కణాలను మరమ్మతు చేస్తుంది. ముడతలను తగ్గిస్తుంది. సహజ కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇది వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తుంది. పిగ్మెంటేషన్‌ను తగ్గిస్తుంది. క్రమం తప్పకుండా క్యారెట్ జ్యూస్ తీసుకోవడం వల్ల చర్మాన్ని సహజంగా ప్రకాశవంతంగా చేయవచ్చు.

క్యారెట్లలోని పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు గుండె కండరాలపై ఒత్తిడిని తగ్గించి రక్త నాళాలను సడలిస్తాయి. క్యారెట్ జ్యూస్ సిస్టోలిక్ రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుందని అనేక అధ్యయనాలు చూపించాయి. అయితే, మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు వైద్యుడిని సంప్రదించిన తర్వాతే దీనిని తీసుకోవాలి.

క్యారెట్లలో విటమిన్లు ఎ, సి, లుటీన్, జియాక్సంతిన్, కెరోటినాయిడ్లు ఉంటాయి. ఇవి కళ్ళను ప్రకాశవంతమైన సూర్యకాంతి, హానికరమైన కాంతి నుండి రక్షిస్తాయి. ఈ జ్యూస్ ప్రతిరోజూ తీసుకోవడం వల్ల మీ కళ్ళద్దాలను తీసేయెుచ్చు. అంతేకాదు..క్యారెట్ జ్యూస్ తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. శరీరానికి ఇన్ఫెక్షన్లతో పోరాడే శక్తి లభిస్తుంది. శీతాకాలంలో అనారోగ్యాన్ని దరి చేరకుండా ఉంచుతుంది. క్యారెట్లలోని కెరోటినాయిడ్లు ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించడం ద్వారా కాలేయ కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి.

## 5 నెలల తర్వాత డేంజరస్ ప్లేయర్ రీ ఎంట్రీ..

దక్షిణాఫ్రికాతో జరిగే రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం భారత క్రికెట్ నియంత్రణ మండలి (%దీజజ×%) భారత జట్టును ప్రకటించింది. ఈ సిరీస్ నవంబర్ 14న ప్రారంభమవుతుంది. ప్రస్తుతం ఆస్ట్రేలియాలో %ు%20 సిరీస్‌లో ఆడుతున్న శుభ్‌మాన్ గిల్ జట్టుకు నాయకత్వం వహిస్తాడు. అయితే సఫారీలతో జగనున్న ఈ సిరీస్ కోసం ఇంగ్లాండ్ టూర్‌లో గాయం కారణంగా దూరమైన స్టార్ ప్లేయర్ వికెట్ కీపర్ రిషబ్ పంత్ రీ ఎంట్రీ ఇవ్వనున్నాడు.

జట్టులోకి స్లార్ ప్లేయర్ రీ ఎంట్రీ

గత జులై 23న ఇంగ్లాండ్‌తో జరిగిన నాలుగో టెస్టులో పాదానికి గాయమైన కారణంగా రిషబ్ పంత్ వెస్టిండీస్ తో జరిగిన స్వదేశీ టెస్ట్ సిరీస్ లో ఆడలేకపోయాడు. అయితే ఇప్పుడు అతను మ్యాచ్‌లు ఆడేందుకు పూర్తిగా ఫిట్‌గా ఉన్నట్టు గుర్తించిన బీసీసీఐ.. పంత్‌ను సౌతాఫ్రికా-ఎ, ఇండియా-ఎ మధ్య జరుగుతున్న రెండు అనధికారిక టెస్టులకు ఎంపిక చేసింది. దీంతో పంత్ మళ్లీ జట్టులోకి తిరిగి రాగలిగాడు. మునుపటి సిరీస్ లో జట్టులో లేని ఆకాష్ దీప్ కూడా ఇప్పుడు జట్టులోకి తిరిగి వచ్చాడు.

ఇదిలా ఉండగా, గత టెస్ట్ సిరీస్‌లో భాగమైన ఇద్దరు ఆటగాళ్లను బీసీసీఐ ఈ సారి బయటకు పంపింది. గత సిరీస్‌లో వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ ఉన్న ఎన్. జగదీశన్, ఫాస్ట్ బౌలర్ ప్రసాద్ కృష్ణను బీసీసీఐ ఈ సిరీస్ నుంచి తప్పించింది. వీరిద్దరికీ వెస్టిండీస్‌తో ఒక్క మ్యాచ్ కూడా ఆడే అవకాశం రాలేదు. అలాగే ఇప్పుడు వారు జట్టులో స్థానం కూడా కోల్పోయారు. ఈ సిరీస్‌లో మొదటి మ్యాచ్ నవంబర్ 14 నుండి 18 వరకు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరుగుతుంది. రెండవ టెస్ట్ గౌహతిలోని %ూజూ% స్టేడియంలో జరుగుతుంది. ఆ తర్వాత, రెండు జట్లు వన్డే సిరీస్‌లో ఆడతాయి.

టెస్ట్ సిరీస్ కోసం భారత జట్టు ప్రకటన

సౌతాఫ్రికాతో టెస్టులు ఆడనున్న భారత జట్టు ఇదే: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషభ్ పంత్ (వికెట్ కీపర్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, దేవ్‌దత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీశ్ రెడ్డి, సిరాజ్, కుల్‌దీప్ యాదవ్, ఆకాశ్ దీప్.



## వాటి నుంచి డబ్బే డబ్బు..

ఇవాళ విరాట్ కోహ్లీ బర్త్ డే. 37వ బర్త్ డే జరుపుకుంటున్న కోహ్లీ.. తన అవిశ్రాంత కృషి, అంకితభావంతో లక్షలాది మందికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాడు. తన అద్భుతమైన ఆటతో ఎన్నో ప్రపంచ రికార్డులు సృష్టించాడు. అందుకే అతన్ని చేజ్ మాస్టర్ అని పిలుస్తారు. ప్రస్తుతం కోహ్లీ తన కెరీర్ చివరి దశలో ఉన్నాడు. అత్యంత విజయవంతమైన టెస్ట్ కెప్టెన్ అయిన కోహ్లీ, టెస్ట్, %ు%20 ఫార్మాట్ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించి.. ఇప్పుడు వన్డే ప్రపంచ కప్ గెలవడంపైనే పూర్తిగా దృష్టి పెట్టాడు. ఈ చేజ్ మాస్టర్.. క్రికెట్‌కు అతీతంగా బలమైన వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నాడు.

కోహ్లీ బిజినెస్ ఇన్నింగ్స్..

కోహ్లీ కేవలం క్రికెటర్ మాత్రమే కాదు.. మంచి బిజినెస్ మైండ్ ఉన్న వ్యక్తి. ఆటతో పాటు, అతను వివిధ కంపెనీలలో డబ్బు పెట్టుబడి పెట్టి పెద్ద మొత్తంలో ఆస్తిని సంపాదించాడు. అతని పెట్టుబడులు.. ఆటలో అతను ప్రదర్శించే దూరదృష్టిని ప్రతిబింబిస్తాయి. ప్రైవేట్ సర్కిల్ డేటా ప్రకారం, కోహ్లీ పెట్టుబడి పెట్టిన కీలక రంగాలు ఇక్కడ ఉన్నాయి.

ఆహార రంగంలో డబ్బు పెట్టుబడివన్8 కమ్యూన్ : 2017లో కోహ్లీ హాస్పిటాలిటీ రంగంలోకి అడుగుపెట్టాడు. అతను ప్యాషన్ హాస్పిటాలిటీ కంపెనీలో పెట్టుబడి పెట్టాడు. పెట్టుబడి పెట్టడం ద్వారా హాస్పిటాలిటీ రంగంలోకి అడుగుపెట్టాడు. ఈ కంపెనీ అతని ప్రసిద్ధ వన్8 కమ్యూన్ రెస్టారెంట్ చైన్‌ను నిర్వహిస్తుంది. ఇది అతని ప్రసిద్ధ రెస్టారెంట్ చైన్ వన్8 కమ్యూన్ను నిర్వహిస్తుంది. ఆహార ఉత్పత్తులలో, అతను సాఫ్ట్ డ్రింక్ తయారీదారు ఓషన్ డ్రింక్స్, ప్యాకేజ్డ్ ఫుడ్ కంపెనీ బ్లూ ట్రైబ్లో కూడా డబ్బు పెట్టాడు. అంతేకాకుండా ఇన్‌స్టంట్ ఫ్లేవర్డ్ కాఫీ ఉత్పత్తులను తయారుచేసే స్వాంభన్ కామర్స్‌లో కూడా ఇతను సుమారు రూ.19 కోట్లు పెట్టుబడి పెట్టాడు.

క్రీడలు %-% ఆటలలో పెట్టుబడిక్రీడలపై తనకున్న మక్కువతో, కోహ్లీ ఈ రంగంలో ప్రధానంగా పెట్టుబడులు పెట్టాడు. ముఖ్యంగా ఫుట్‌బాల్ అభిమానులకు తెలిసిన ఇండియన్ సూపర్ లీగ్ క్లబ్ గోవాలో వాటా కొనుగోలు చేయడం అతని మొదటి పెట్టుబడి. దీనితో పాటు అతనికి మొబైల్ గేమింగ్ కంపెనీ లో భాగస్వామ్య హక్కులు ఉన్నాయి. మే 2025లో వరల్డ్ బౌలింగ్ లీగ్లో కూడా పెట్టుబడి పెట్టడం అతని స్పోర్ట్స్ ఫోకస్‌ను తెలియజేస్తుంది.

ఆన్‌లైన్ రిటైల్ %-% ఫ్యాషన్ కోహ్లీ ఆన్‌లైన్ ఫ్యాషన్, రిటైల్ రంగంలో రెండు ముఖ్యమైన పెట్టుబడులు పెట్టాడు. ఒకటి తన సొంత బ్రాండ్ అయిన 2020లో కార్నర్‌స్టోన్ స్పోర్ట్స్ తో కలిసి ఈ బ్రాండ్‌లో అతను సుమారు రూ.20 కోట్లు పెట్టుబడి పెట్టాడు. ఆ తర్వాత స్పోర్ట్స్ ఫుట్‌వేర్ తయారీ సంస్థ అయిన లో 2024 అక్టోబర్‌లో దాదాపు రూ.58 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా రిటైల్ మార్కెట్‌పై తన నమ్మకాన్ని చూపించాడు. టెక్నాలజీ %-% ఇతర రంగాలు టెక్నాలజీ రంగంలో కోహ్లీ ఒకప్పుడు దేశీయ సోషల్ నెట్‌వర్కింగ్ సైట్ అయిన కూ లో 2021లో స్వల్ప వాటాను కొనుగోలు చేశాడు. అయితే ఈ యాప్ జూలై 2024లో కార్యకలాపాలు నిలిపివేసింది. ఆర్థిక రంగంలో 2020లో అతను క్యాపిటల్ వంటి ఇతర పెద్ద పెట్టుబడిదారులతో కలిసి భీమా సంస్థ గో డిజిట్‌లో పెట్టుబడి పెట్టాడు. ఈ కంపెనీ మే 2024లో ను కూడా ప్రారంభించింది.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..